teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

## అమెరికాలో కొనసాగుతున్న సీఎం రేవంత్ బృందం పర్యటన

పర్యటన సందర్భంగా అభిమానుల వినూత్న శుభాకాంక్షలు



.. వివరాలు 2లో


ములుగు | సంపుటి : 03 | సంచిక : 103 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 7 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# ట్రిపుల్ టెస్ట్‌కు సమయమెంత పడుతుంది

మార్గదర్శకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ

27లోగా సమాధానం తెలియజేయాలి :ధర్మాసనం





హైదరాబాద్, ఆగస్టు 6(తీన్మార్ న్యూస్) స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ల నిర్ధారణకు సుప్రీం కోర్టు నిర్దేశించిన ట్రిపుల్ టెస్ట్ మార్గదర్శకాల అమలుకు ఎంత సమయం పడుతుందో వివరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 27లోగా సమాధానం తెలియజేయాలని

మిగతా 2 లో





రైతు రుణమాఫీ అందని వారు

## ఆందోళన చెందొద్దు

మా వద్ద వివరాలు ఉన్నాయ్.. మేమే వెరిఫై చేసి చెల్లిస్తాం

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రైతు రుణమాఫీ అందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీ అందని రైతుల ఖాతాల వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని, మేమే వెరిఫై చేసి రుణమాఫీ చెల్లిస్తామన్నారు. అయితే రూ.2 లక్షలకు పైగా అప్పు ఉన్న వాళ్లు మిగతా అప్పు చెల్లిస్తే చాలని, రూ.2 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.

హైదరాబాద్, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): కటాఫ్ తేదీ వరకు డేట్ వరకు రూ.2 లక్షల వరకు తీసుకున్న రైతు రుణాల జాబితాను అన్ని బ్యాంకుల నుంచి సేకరించామన్నారు. బ్యాంకుల సమాచారం మేరకు రుణమాఫీ చేస్తున్నారు. ఎవరికైనా రుణమాఫీ కాకపోతే ఆందోళన వద్దని, రూ.2 లక్షల లోపు రుణాలు ఉన్న రైతుల సమాచారం మరోసారి చెక్ చేసి బ్యాంకులకు

మిగతా 2 లో

## పంద్రాగస్టు లోపు రైతు రుణమాఫీకి సర్కార్ సన్నాహాలు

ఇచ్చిన హామీని నిలబెట్టుకోనున్న రేవంత్ ప్రభుత్వం







చిన్న పత్రికల్లోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్

## నిరాకరణ చెల్లదు

అక్రిడిటేషన్ రూల్స్ షెడ్యూల్ "ఈ" ని కొట్టేస్తూ తాజాగా తీర్పు

రెండు నెలల్లో పారదర్శక మార్గదర్శకాలకు ఆదేశాలు

.. వివరాలు 2లో



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో

## అనూహ్య పరిణామం

పిటిషన్‌ను ఉపసంహరించుకున్న ఎమ్మెల్సీ కవిత

ఈ నెల 9న సీబీఐ పిటిషన్ పై జరగనున్న విచారణ

.. వివరాలు 2లో

## రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

ఈ మేరకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ



హైదరాబాద్, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో మోస్తరు నుంచి కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈరోజు 7 జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. నల్గొండ, సూర్యాపేట్, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే

మిగతా 2 లో

## రాష్ట్రంలో "ప్రజావాణి వేదికగా" వెల్లువెత్తుతున్న దరఖాస్తులు

ఇప్పటి వరకు అన్ని జిల్లాల నుంచి 5,23,940 అప్లికేషన్లు

కేవలం ప్రజాభవన్‌లోనే 60 వేల అర్జీల ధాఖలు

వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు





.. వివరాలు 2లో

## ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లపై కేటీఆర్ సంచలన వాఖ్యలు

జీవో 33 స్థానికత అంశాలు వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్లు ఉంది

విద్యార్థులకు అన్యాయం చేసేలా ఉన్నాయని విమర్శలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో స్థానికత గుర్తింపు కోసం తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన అంశాలు తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసేలా ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు ప్రభుత్వం వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్టు ఉందని ధ్వజమెత్తారు. స్థానిక

మిగతా 2 లో



## ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తగ్గించాలి

విపక్ష ఇండియా కూటమి సభ్యులు డిమాండ్



న్యూ ఢిల్లీ, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18 శాతం జీఎస్టీని తగ్గించాలని కోరుతూ విపక్ష ఇండియా కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభానికి ముందు ఆందోళన చేశారు. పార్లమెంట్ భవనం మకర

మిగతా 2 లో



## నూతన రెవెన్యూ చట్టం పట్ల వీఆర్ఓల జేఏసీ హర్షం వ్యక్తం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన జేఏసీ నాయకులు

నూతన రెవెన్యూ చట్టం, గ్రామ రెవెన్యూ వ్యవస్థపై చర్చ

హైదరాబాద్, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నూతన రెవెన్యూ చట్టం తీసుకురావడం పట్ల వీఆర్ఓల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వీఆర్వోల రద్దు సమస్యను వదిలేయకుండా నిరంతర కృషిచేస్తూ ఎన్ని అంతరాయాలు వచ్చినా ఓర్పుతో వీఆర్ఓ జేఏసీ నాయకత్వంలో పనిచేసిన ప్రతీ ఒక్కరికి

మిగతా 2 లో

## ఈ థర్డ్ డిగ్రీ చిత్రహింసలు ఏంటీ..


ఇలాంటి ఘటనలు బయటికి రానివి పది రెట్లు

దళిత కుటుంబంపై పోలీసుల తీరుపై ఆకునూరి మురళి ఫైర్



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): షాద్ నగర్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. దళిత మహిళపై పోలీసులు రాత్రిపూట స్టేషన్‌కు తీసుకెళ్లి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది. పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తి వెల్లువెత్తింది. సీఎం రేవంత్ రెడ్డి అమెరికాలో ఉన్నప్పటికీ ఈ ఘటనపై స్పందించి వెంటనే బాధిత అధికారిపై యాక్షన్ తీసుకోవాలని

మిగతా 2 లో



## వచ్చే వారంలో విడుదల కానున్న డీఎస్సీ ప్రైమరీ కీ

ఈ నెలాఖరులో ఫలితాలు ఇచ్చేందుకు చర్యలు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): గత నెల18న ప్రారంభమైన డీఎస్సీ ఎగ్జామ్స్ సోమవారంతో పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 11,062 టీచర్ పోస్టుల భర్తీకి 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే, వీరిలో పరీక్షలకు మాత్రం 2,45,263 (87.61శాతం) మంది హాజరయ్యారు. ఈ పరీక్షలకు

మిగతా 2 లో

# చిన్న పత్రికల్లోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ నిరాకరణ చెల్లదు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ – 2016లోని షెడ్యూల్ "ఈ" ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి అని ఆదేశించింది.

# అధికారులకు ఓటర్ జాబితా రూపకల్పనపై ట్రైనింగ్ ఇవ్వాలి

## కలెక్టర్లకు లేఖ రాసిన రాష్ట్ర ఎన్నికల సంఘం సెక్రటరీ

హైదరాబాద్, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే అధికారులకు ఓటర్ జాబితా రూపకల్పనపై ట్రైనింగ్ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సెక్రటరీ అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్లకు సోమవారం లేఖ రాశారు. ఈ ప్రక్రియ ఈ నెల 10వ తేదీ వరకు పూర్తి చేయాలని లేఖలో పేర్కొన్నారు. త్వరలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, రూపకల్పనపై నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఇందుకు అసెంబ్లీ ఓటర్ లిస్ట్ ను పరిగణనలోకి తీసుకుంటామని లేఖలో సెక్రటరీ స్పష్టం చేశారు. త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఈసీ పనులు మొదలుపెట్టిందని ఆయన తెలిపారు. ఓటర్ జాబితా రూపకల్పనపై ఇటీవల జిల్లా అధికారులు పంపిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్‌కు 2 రోజుల పాటు ఈసీ ట్రైనింగ్ నిర్వహించింది.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అనూహ్య పరిణామం

న్యూ ఢిల్లీ, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సీబీఐ కేసుకు సంబంధించి రౌస్ అవెన్యూ కోర్టులో దాఖలు చేసిన డీఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం తుది విచారణను బుధవారానికి వాయిదా వేసింది. కానీ, తాజాగా పిటిషన్ ఉపసంహరించుకుంటున్నట్లు కవిత తరఫున న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. చట్ట ప్రకారం ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నందున పిటిషన్ ఉపసంహరించుకుంటున్నట్లు వివరించారు. సీబీఐ ఛార్జిషీట్‌లో తప్పులున్నాయని పేర్కొంటూ, జులై 6న కవిత డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఎలాంటి తప్పులు లేవని సీబీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు జులై 22న ప్రత్యేక కోర్టు ప్రకటించింది. ఈ నెల 9న దీనిపై విచారణ జరపనుంది.

# రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

ఛాన్స్ ఉంది. మిగతా జిల్లాల్లో వాతావరణం మేఘావృతమై తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆవర్తనం ఒకటి గ్యాంగ్టక్, పశ్చిమ బెంగాల్ మరియు పరిసర బంగ్లాదేశ్ ప్రాంతంలో సగటు సముద్ర మట్టానికి 1.5 నుంచి 7..6 కి. మీ. ఎత్తు మధ్యలో విస్తరించి ఉంది. రాష్ట్రంపై ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని ఐఎండీ పేర్కొంది. తెలంగాణలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడా బలమైన గాలులు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో వీచే అవకాశం అవకాశం వుంది. కాగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో మరో 2 రోజుల పాటు ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. తెలంగాణలో ఆదిలాబాద్, కొమరంభీం – ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలలో రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలియజేసింది. ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలకు ఛాన్స్ ఉంది, రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ అధికారులు వెల్లడించారు.

# ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తగ్గించాలి

మొదటి పేజీ తరువాయి

ద్వారం ముందు ప్లకార్డులు పట్టుకొని నిరసన చేశారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18 శాతం జీఎస్టీని వెనక్కి తీసుకోవాలని వెల్లడించారు. కాగా, టీఎంసీ నేత డెరిక్ ఒబ్రెయిన్ ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తారు. అధిక పన్ను ప్రజలకు భారంగా మారుతుందన్నారు. అలాగే, రాజ్యసభలో జీరో అవర్‌లో ఆయన మాట్లడుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఇదే రకమైన డిమాండ్ చేసినట్లు ఆయన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి రాసిన లేఖలో వెల్లడించారు. ఇండియాలో ఇన్సూరెన్స్ కేవలం 4 శాతమే ఉంది. ప్రపంచవ్యాప్తంగా అది ఏడు శాతంగా ఉందన్నారు. బీమా రంగంలో అసమానతలు పెరిగిపోతున్నాయి. 75 శాతం జీవిత బీమా పాలసీలు ఉన్నాయి. మరో 25 శాతం వైద్య పాలసీలు ఉన్నట్లు టీఎంసీ నేత ఒబ్రెయిన్ పేర్కొన్నారు. అయితే, లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై చెల్లించే జీఎస్టీని తొలగించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు నితిన్ గడ్కరీ కోరారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి ఇటీవలే లేఖ రాశారు. నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నుంచి వచ్చిన మెమోరాండం ప్రకారం లేఖ రాస్తున్నట్లు గడ్కరీ వెల్లడించారు.

# వచ్చే వారంలో విడుదల కానున్న డీఎస్సీ ప్రైమరీ కీ

మొదటి పేజీ తరువాయి

సంబంధించిన ప్రైమరీ కీతో పాటు రెస్పాన్స్ షీట్లను ఈ నెల 12 లేదా 13 తేదీల్లో వెబ్ సైట్ లో పెట్టేందుకు స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ తర్వాత వారం రోజుల పాటు ఆబ్జెక్షన్లు స్వీకరించి, ఈ నెలాఖరులో ఫలితాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు.

# ఈ థర్డ్ డిగ్రీ చిత్రహింసలు ఏంటీ..

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. ఈ ఘటనపై చాలా మంది స్పందించారు. కొంచెం ఆలస్యంగానైనా రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి షార్ప్‌గా రియాక్ట్ అయ్యారు. ఇప్పుడు కూడా ఈ థర్డ్ డిగ్రీ చిత్రహింసలు ఏంటండి, బుద్ధి ఉందా.. అని ఆకునూరి మురళి ఫైర్ అయ్యారు. వాస్తవానికి ఇలాంటి ఘటనలు చాలా జరుగుతాయని, బయటికి రానివి పది రెట్లు ఉంటాయని చెప్పారు. బలహీనవర్గాలపై ఇలాంటి దాడులను దయచేసి ఆపండి అంటూ పోలీసులకు ఆకునూరి మురళి విజ్ఞప్తి చేశారు. 'మీరు సెలవులు లేకుండా చాలా కష్టపడతారు. కానీ, ఇలాంటి దుర్మార్గాలతో డిపార్ట్‌మెంట్ అంతా బద్నాం అవుతుంది' అంటూ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇలాంటి పోలీసుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని, డిపార్ట్‌మెంట్ క్రమశిక్షణ చర్యలతోపాటు చట్టపర చర్యలు తీసుకుని నిందితులను జైలుకు పంపాలని కోరారు.

# రైతు రుణమాఫీ అందని వారు ఆందోళన చెందొద్దు

మొదటి పేజీ తరువాయి

చెల్లిస్తామన్నారు.

**రైతులు ఆందోళన చెందవద్దు**

తెలంగాణ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ చేపట్టింది. ఇప్పటికే రెండు విడతల్లో రూ.1.50 లక్షల వరకు రుణమాఫీ చేసింది. అయితే కొందరు రైతుల రుణాలు మాఫీకాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మంత్రి తుమ్మల తెలిపారు. త్వరలోనే రూ.2 లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ అవుతాయన్నారు. కొత్త రుణాలు ఇవ్వాలని బ్యాంకులను కోరామని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మంత్రి తుమ్మల మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ధి పొందలేరన్నారు. గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందన్నారు.

**ఆగస్టు 15న మూడో విడత రుణమాఫీ**

కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా రుణమాఫీ చేపట్టిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా రైతు రుణమాఫీ అంశంతో ముందుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మూడు విడతల్లో మాఫీ చేస్తున్నామన్నారు. రైతులకు పాస్‌బుక్ లేకపోయినా, రేషన్ కార్డు లేకపోయినా రుణమాఫీ చేస్తున్నామన్నారు. రుణాలు మాఫీ కాకపోయినా ఆందోళన చెందాల్సిన పనిలేదని, సాంకేతిక కారణాలతో 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు. వాటిని వెరిఫై చేసి అర్హులందరికీ రుణమాఫీ చేస్తామన్నారు. ఆగస్టు 15న మూడో విడతగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని మంత్రి తుమ్మల తెలిపారు. రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగుతోందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

**రుణమాఫీ అవాస్తవాలు ప్రచారం**

రుణమాఫీపై కొందరు పనిగట్టుకుని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారమని మంత్రి తుమ్మల మండిపడ్డారు. రుణమాఫీపై వాట్సాప్ ద్వారా సమస్యలు చెప్పాలంటూ కొందరు అడుగుతున్నారని, ఆ నేతలు గతంలో అదే వాట్సాప్ ద్వారా రుణమాఫీ వివరాలు తీసుకుని మాఫీ చేస్తే బాగుండేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు నిండాయని హర్షం వ్యక్తం చేశారు. గోదావరి బేసిన్ లో కొంత లోటు ఉందని, ఇంకా వర్షాలు కురుస్తాయని, ఆ లోటు తీరుతుందన్నారు. వర్షాలు బాగా పడడంతో అన్ని పంటలు వేసుకునేందుకు అనుకూలమైన వాతావరణం ఉందన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు లోటు లేకుండా సరఫరా చేస్తున్నారు. కేంద్రం నుంచి రాష్టానికి రావాల్సిన యూరియా, డీఏపీ కోటా సరిగ్గా అందలేదన్నారు. కేంద్రానికి లేఖ రాశామని, మరోసారి గుర్తుచేసి ఎరువులు తొందరగా పొందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.




## పంద్రాగస్టు లోపు రైతు రుణమాఫీకి సర్కార్ సన్నాహాలు

హైదరాబాద్, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): పంద్రాగస్టు లోపు రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆ మాటను నిలబెట్టుకోబోతంది. ఈ నెలాఖరులోగా రుణమాఫీ పూర్తవుతుందని అందరూ భావించినా అంతకన్నా ముందే ఆగస్టు 15వ తేదీ లోపే కంప్లీట్ చేయనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. మూడో విడతలో రెండు లక్షల రుణాలున్న రైతుల అప్పులను మాఫీ చేయనుంది ప్రభుత్వం. 6 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6 వేల కోట్లను జమ చేయనుంది. జులై 18న దీనికి సంబంధించి అర్హులైన రైతుల ఖాతాల్లో రూ.1 లక్ష వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేశారు. వడ్డీతో పాటు లక్ష వరకు ఉన్న రుణం ప్రతీ ఒక్కరి రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేశారు. ఇక రూ.1.50 లక్షల రుణం ఉన్న రైతల ఖాతాల్లో జులై 31వ తేదీ లోపు మాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం జులై 30వ తేదీన రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఇప్పటి వరకు మొత్తం 18 లక్షలకు పైగా రైతులకు లబ్ధీ చేకూరింది. అయితే రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు తీసుకున్న రుణాలను ఆగస్టు 14 తేదీలోపు మాఫీ చేయనున్నారు. దీనికి సంబంధించి అధికారులు రుణమాఫీ లిస్ట్ అధికారులు విడుదల చేయనున్నారు. అదే రోజున రుణమాఫీని పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. వరంగల్ డిక్లరేషన్ కు కట్టుబడి ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# ట్రిపుల్ టెస్ట్‌కు సమయమెంత పడుతుంది

మొదటి పేజీ తరువాయి




చీఫ్ జస్టిస్ అలోక్‌అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావు ధర్మాసనం పేర్కొంది. స్థానిక సంస్థల్లో ఓబీసీ రిజర్వేషన్‌ల అమలు, ఫలితాలపై అధ్యయనం చేయడానికి పూర్తిస్థాయి రాజ్యాంగబద్ధ, డెడికేటెడ్ కమిషన్ ఉండాలి. ఈ కమిషన్ జనాభా నిష్పత్తికి అనుగుణంగా బీసీ రిజర్వేషన్‌లను నిర్ధారించాలి. అదే సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్‌లన్నీ కలిపినా 50శాతం మించకూడదు. బీసీ కమిషన్ రిజర్వేషన్లను నిర్ధారించకపోతే స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లే కొనసాగుతాయి అని సుప్రీంకోర్టు బీసీ రిజర్వేషన్‌ల కల్పనకు ట్రిపుల్ టెస్ట్‌ను నిర్దేశించింది. కాగా, బీసీల జనాభా వివరాల సేకరణ, సర్వేల నిర్వహణకు తెలంగాణ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్'ను ప్రభుత్వం ఎంచుకోవడం రాజ్యాంగ వ్యతిరేకమని స్థానిక సంస్థల్లో రాజ్యాంగబద్ధమైన బీసీ కమిషన్‌తో రిజర్వేషన్లు స్థిరీకరించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేయాలని కోరుతూ తెలంగాణ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్, బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఇతరులు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై విచారణ చేపట్టింది. రిజర్వేషన్‌లు స్థిరీకరించకుండా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని పిటిషనర్‌ల తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై 3 నెలలలోపు నిర్ణయం తీసుకోకుండా సుప్రీం కోర్టు తీర్పులను అసెంబ్లీ స్పీకర్ ఉల్లంఘిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్‌పై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, వివేకానంద్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ కొనసాగించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫున గండ్ర మోహన్‌రావు వాదించారు. 'కైశం మేఘచంద్రసింగ్, రాజేంద్రసింగ్ రాణా, కిహోటో హోలోహన్' తీర్పులను మహారాష్ట్ర సంక్షోభానికి సంబంధించిన కేసుల్లో సుప్రీంకోర్టు పునరుద్ఘాటించిందని మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని నిర్దేశించిందని పేర్కొన్నారు.

# ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లపై కేటీఆర్ సంచలన వాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా కనిపిస్తున్నదని, మెడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. మెడికల్ సీట్లలో స్థానికత అంశంపై మంగళవారం కేటీఆర్ ఎక్స్ ప్లాట్ ఫామ్ వేదికగా స్పందించారు.

ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నిబంధన ప్రకారం 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదివి విద్యార్థులే స్థానికులు అవుతారు. ఈ నిర్ణయం ప్రకారం చాలా మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులే తెలంగాణలో లోకల్ అవుతారన్నారు. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఉన్నందున ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు చాలా మంది ఇక్కడే విద్యాభ్యాసం చేస్తున్నారు. కొత్త రూల్స్ ప్రకారం వారిలో చాలా మంది తెలంగాణలో లోకల్ అవుతారు. అలాగే 9వ తరగతి వరకు తెలంగాణలోనే చదివి ఆపై విద్యా ఇతర రాష్ట్రాల్లో పూర్తి చేసిన మన రాష్ట్రానికి చెందిన మాత్రం నాన్ లోకల్ గా మారుతారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో మన విద్యార్థులు మెడిసిన్ సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. 2023–24 విద్యాసంవత్సరం వరకు 6వ తరగతి నుంచి 12 తరగతి వరకు నాలుగేళ్లు గరిష్టంగా ఎక్కడ చదివితే అదే స్థానికతగా గుర్తించాం. దాని కారణంగా మన విద్యార్థులు ఇంటర్మీడియేట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికీ వారు లోకల్ గానే పరిగణించబడే వారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం చెబుతున్న కొత్త నిబంధనల ప్రకారమైతే వేలాది మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో లోకల్ గా పరిగణించబడితే మన విద్యార్థులు నాన్ లోకల్ గా మారే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా కొత్త రూల్స్ ను వెనక్కి తీసుకుని గతంలో అనుసరించిన విధానాన్నే అనుసరించాలని డిమాండ్ చేశారు.

# అమెరికాలో కొనసాగుతున్న సీఎం రేవంత్ బృందం పర్యటన

న్యూ ఢిల్లీ, ఆగష్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా పర్యటన కొనసాగుతున్నది. రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఆదివారం అమెరికాకు చేరుకున్న రేవంత్ రెడ్డి టీమ్ కు అక్కడ అభిమానులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి అమెరికా పర్యటన సందర్భంగా ఆయన అభిమానులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రఖ్యాత న్యూయార్క్ టైమ్ స్క్వేర్ స్ట్రీట్ లో రేవంత్ రెడ్డి ఫోటోలను ప్రదర్శించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

**హైదరాబాద్ లో టీ స్క్వేర్:**

అమెరికాలోని న్యూయార్క్ సిటీలో ఉన్న టైమ్ స్క్వేర్ ను తలపించేలా హైదరాబాద్ లోనూ టీ స్క్వేర్ పేరుతో మల్టీపర్పస్ హబ్ నిర్మించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిదే. రాయదుర్గంలో డెవలప్ చేయాలని భావిస్తున్నది. ఈ మేరకు టెండర్లను సైతం టీజీఐఐసీ పిలిచింది. దీని నిర్మాణంతో హైదరాబాద్ సిగలో మరో ఐకానిక్ ల్యాండ్ మార్క్ ను సెట్ చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాట్లు చేస్తున్నది.

# నూతన రెవెన్యూ చట్టం పట్ల వీఆర్ఓల జేఏసీ హర్షం వ్యక్తం

మొదటి పేజీ తరువాయి



వారు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మినిస్టర్ కోటర్స్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన జేఏసీ నాయకులు నూతన రెవెన్యూ చట్టం, గ్రామ రెవెన్యూ వ్యవస్థపై చర్చించారు. గత ప్రభుత్వం అనాలోచిత విధానంతో శాసనసభలో బిల్లు నెంబర్ 8, వీఆర్వోల రద్దు చట్టం 10 ఆఫ్ 2020 చట్టం తెచ్చి 2022 ఆగస్టున జీవో ఎంఎస్ నెంబర్ 121 ద్వారా ఇతర శాఖలకు బదిలీ చేసిన వీఆర్వోలను యథావిధిగా రెవెన్యూ శాఖలోకి తీసుకురావాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి రెవెన్యూ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేస్తూ ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి సంపూర్ణ అమలుకు పాటుపడ్డ వీఆర్వోలను మరల రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని, తద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు కొత్తగా రాబోతున్న రెవెన్యూ చట్టాన్ని అమలు చేయడంలో సులభతరం అవుతుందన్నారు. రాష్ట్రంలో 10954 రెవెన్యూ గ్రామాలు ఉన్నందున ప్రతి ఒక్క గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని కోరారు. కక్షపూరిత రాజకీయాలతో ఉద్యోగులను బలి చేయకూడదన్నారు. రెవెన్యూ మంత్రిని కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ గోల్కొండ సతీష్, జనరల్ సెక్రటరీ హరారే సుధాకర్ రావు, అదనపు జనరల్ సెక్రెటరీ పల్లెపాటి నరేష్, వైస్ చైర్మన్ చింతల మురళి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో "ప్రజావాణి వేదికగా" వెల్లువెత్తుతున్న దరఖాస్తులు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రజావాణి అనే వేదికను కల్పించిన విషయం తెలిసిందే. దీంతో ప్రజావాణి కార్యక్రమానికి దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటి వరకు అన్ని జిల్లాల నుంచి 5,23,940 అప్లికేషన్లు వచ్చినట్లు సమాచారం. ఒక్క ప్రజాభవన్‌లోనే 60 వేల అర్జీలు వచ్చాయి. ఇందులో 4,31,348 అర్జీలు పరిష్కరించారని, 92,592 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని తెలిసింది. ఈ దరఖాస్తుల్లో ఎక్కువగా కొత్త రేషన్ కార్డులు, ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్ల గురించే విజ్ఞప్తులు వచ్చాయి. ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయాలు, కోర్టు పరిధిలో ఉన్న అంశాలు మినహా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు అక్కడికక్కడే పరిశీలిన చేస్తున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం మహాత్మ జ్యోతిభాఫూలే భవన్‌లో ప్రజావాణి కార్యక్రమం పెడుతున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అర్జీదారులు ఇచ్చే దరఖాస్తుల తక్షన పరిష్కారానికి సర్కార్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. వచ్చిన అప్లికేషన్లను వెంట వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎప్పటి కప్పుడు అధికారులకు ఆదేశిస్తున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# కేసీఆర్, జగన్ పయనం ఎటు?

రాజకీయ స్నేహితులు కేసీఆర్, జగన్ పయనం ఎటు? ఎన్డీఏ కూటమిలో చేరుతారా? ఇండియా కూటమిని ఆశ్రయిస్తారా?ఇద్దరూ కలిసి నిర్ణయం తీసుకుంటారా?లేకుంటే వేర్వేరు మార్గాల్లో వెళ్తారా?తెలుగు రాష్ట్రాల్లో ఇదే చర్చ నడుస్తోంది.దాదాపు ఇద్దరి పరిస్థితి అలానే ఉంది.2018 ఎన్నికల్లో ఓడిపోయారు కేసీఆర్. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా రాలేదు. దీంతో తెలంగాణలో కెసిఆర్ పార్టీ మనుగడ కూడా కష్టమవుతోంది. ఆ పార్టీ నుంచి ఇతర పార్టీలోకి చేరికలు పెరిగాయి. ఏకంగా ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లోకి క్యూపడుతున్నారు. మరోవైపు కుమార్తె కవిత అవినీతి కేసుల్లో చిక్కుకొని జైలు జీవితం అనుభవిస్తున్నారు. ఏపీలో కూడా జగన్ పరిస్థితి అలానే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం ఎదురైంది. 11 అసెంబ్లీ సీట్లకే పరిమితమైంది. కనీసం జగన్ కు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. దీంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు అక్రమాస్తుల కేసులు, బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య అంశం తెరపైకి వస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులపై దాడులు,కేసులు ఎదురవుతున్నాయి. ఈ తరుణంలో పార్టీని కాపాడుకోవడం ఇబ్బందికరమే. అధికారంలో ఉన్న సమయంలో రాజకీయ శత్రువులను పెంచుకున్నారు ఈ ఇద్దరు నేతలు. సొంత రాష్ట్రాలతో పాటు జాతీయస్థాయిలో నమ్మదగిన స్నేహాన్ని కొనసాగించలేకపోయారు. దాని ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. తాము ఇబ్బందుల్లో ఉన్న పట్టించుకునే వారు కరువయ్యారు. కనీసం మద్దతు తెలిపేందుకు కూడా ముందుకు రాని పరిస్థితి. అందుకే వీరిద్దరూ పునరాలోచనలో పడ్డారు. జాతీయస్థాయిలో స్నేహం పెంచుకోవాలని చూస్తున్నారుఈ ఇద్దరు నేతలకు ఇప్పుడు జమిలి ఎన్నికల భయం పట్టుకుంది. 2019 నుంచి కార్యాచరణ ప్రారంభించింది బిజెపి. కానీ 2024 ఎన్నికలకు ఒక ఏడాది ముందు జమిలి ఎన్నికలకు సంబంధించి కార్యాచరణ ప్రారంభమైంది. సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని వేసింది కేంద్రం. ఈ కమిటీకి అధ్యక్షుడిగా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ని నియమించింది. ఆయన నాయకత్వంలో కమిటీ ఇప్పటికే చాలాసార్లు భేటీ అయింది. 2029 నాటికి దేశంలో జమిలి ఎన్నికలు జరుగుతాయని చెబుతున్నారు. అదే జరిగితే దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. జాతీయ పార్టీల ప్రభావం ప్రాంతీయ పార్టీలపై తప్పకుండా పడుతుంది.ప్రాంతీయ పార్టీల మధ్య పోటీ కంటే.. కూటమిల మధ్య గట్టి ఫైట్ నెలకొనే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ ఏదో ఒక కూటమిలో చేరక తప్పని పరిస్థితి. ఇప్పటికే ఏపీలో ఎన్డీఏ కూటమిలో టిడిపి, బిజెపి, జనసేన ఉన్నాయి. ఇండియా కూటమిలో కాంగ్రెస్, వామపక్షాలు కొనసాగుతున్నాయి. ఏ కూటమిలో చేరకుండా వైసిపి ఉంది. రెండు రాష్ట్రాల్లో కూడా బలమైన ప్రతిపక్ష పార్టీ నేతలు రాకుండా డుమ్మా కొడుతున్నారు. కేసీఆర్ దాదాపు 40 అసెంబ్లీ సీట్లు గెలుచుకొని బలమైన ప్రతిపక్ష నేతగా కనిపిస్తున్నారు కానీ ఆయన అసెంబ్లీలోకి వెళ్లిన సందర్భమే లేదు మరోవైపు జగన్ ప్రతిపక్ష హోదా లేదు అయినా ఆయన వెళ్లొచ్చు. కానీ ఆయన కూడా అసెంబ్లీని పూర్తిగా బహిష్కరించారు. బయట మాట్లాడుతున్నారు తప్ప అసెంబ్లీలోకి వెళ్లి ఎన్నికల ప్రచార సమయంలో మాట్లాడినట్లు మాట్లాడలేక పోతున్నారు. ఏపీలో బడ్జెట్ సమావేశాలు మొదలైన రోజు జగన్ ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారు. మరోవైపు కేసీఆర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు చుట్టపు చూపుగా వచ్చి వెళ్లిపోయారు. తర్వాత మీడియా సమావేశంలో కొద్దిసేపు మాట్లాడారు అనంతరం ఆయన కనిపించిన దాఖలాలు లేవు. సాధారణంగా ప్రతిపక్ష హోదా అంటే ఒక క్యాబినెట్ మినిస్టర్ తో సమానమైనది. దానిని సద్వినియోగం చేసుకుంటూ ప్రజల కోసం మాట్లాడాల్సిన అవసరం ఉంది. కానీ ఓడిపోతే ఇక తమకు రాష్ట్రంతో సంబంధం లేనట్లు, అధికారంలో ఉన్న వాళ్ళు ఏం చేసినా తమకు అనవసరం క్వశ్చన్ చేయమన్నట్లు కెసిఆర్ ప్రవర్తిస్తున్నారు. మరోవైపు జగన్ కూడా అలాగే తయారయ్యారు.కెసిఆర్ జగన్ పార్టీల నుంచి వెళ్ళిపోతున్నావా ఎమ్మెల్యేల సంఖ్య కూడా పెరుగుతోంది. కేసీఆర్ వారిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు జగన్ మాత్రం ఆ ప్రయత్నాలు చేయనట్లే కనిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు తమ ఎమ్మెల్యేలతో జగన్ గాని కెసిఆర్ గానీ మాట్లాడలేదు ఇప్పుడు ఉండమంటే వాళ్ళు ఉంటారా అనేది కూడా ప్రశ్నార్థకమే. ఏపీలో వైసీపీ పట్ల సానుభూతి ఇప్పట్లో కనిపించేలాగా కనిపించడం లేదు. కెసిఆర్ పరిస్థితి కూడా అలానే తయారయింది. లోక్‌సభ ఎన్నికల్లో అతను ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయారు.రైతుబంధు, దళిత బంధు, బీసీ బంధు అంటూ కేవలం కొన్ని వర్గాల ప్రజలకు మాత్రమే డబ్బులు ఇస్తానని కేసీఆర్ అంటున్నారు కానీ పేద ప్రజలకు మాత్రం ఇల్లు కట్టిస్తానని చెప్పడం లేదు. కొన్ని హామీలను నెరవేర్చిన కీలకమైన హామీలను నెరవేర్చడంలో ఫెయిల్ అయ్యారు. అందుకే ప్రజల్లో ఆగ్రహం ఎక్కువగా ఉంది. మరి వచ్చేసారి కాంగ్రెస్ కంటే కేసీఆర్ ఏ బెటర్ అని ఒక నిర్ణయానికి వస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది.తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమికి చెందినది. బిజెపి ఎన్డీఏ కు నేతృత్వం వహిస్తోంది. దీంతో అక్కడ ఏ కూటమికి చెందినది కేసీఆర్ పార్టీ2029లో జమిలి ఎన్నికలు జరిగితే.. జగన్ ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారంభించాలి.ఎన్డీఏలో టిడిపి, జనసేనలు బలమైన పక్షాలు కావడంతో ఆ కూటమిలో చేరేందుకు జగన్ కు చాన్స్ లేదు. అందుకే ఆయనకు ఏకైక ఆప్షన్ ఇండియా కూటమి. కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఎన్నికలకు సిద్ధం కావడమే ఆయన ముందున్న కర్తవ్యం. కెసిఆర్ ది మరీ విచిత్ర పరిస్థితి. తెలంగాణలో ఆ పార్టీ ఏ కూటమిలో చేరాలనుకున్నా అధికారం ఆశించే పరిస్థితిలో లేదు. కేవలం సర్దుబాటు వరకు మాత్రమే చేయగలదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కెసిఆర్ తో పాటు జగన్ రాజకీయ కార్నర్ లో ఉన్నట్టే

# వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు చెట్లు పెంచాలి

### రాష్ట్ర పంచాయితీ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



గోవిందరావుపేట, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ఎక్కువగా చెట్లు పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. మంగళవారం ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం చాల్వాయి గ్రామం బుస్సాపూర్ రోడ్డులో గల 5 వ బెటాలియన్ క్యాంపులో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమము ప్రత్యేక అధికారి, ఎస్. క్రిష్ణ ఆదిత్య, లేబర్ డైరెక్టర్, ఉపాధి శిక్షణ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ఓఎస్డి మహేష్ బాబా సాహెబ్ గీతే, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, సీఎంటి టి. అలెక్ లతొ కలసి స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం వ్యాస రచన, ఉపన్యాసంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సరిఫికేట్స్, బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ చెట్లను పెంచకపోవడం, ఉన్న చెట్లను నరికి వేయడం వంటి కారణాలవల్ల వాతావరణ సమతుల్యాన్ని కాపాడడంలో విఫలమవుతున్నామని, అందువల్ల పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉందని, ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని, మొక్కల పెంపకంలో భాగంగా పండ్ల మొక్కలతో పాటు, పూల మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని 5 రోజులు మాత్రమే కాకుండా నిరంతరప్రక్రియగా అలవాటు చేసుకోవాలనీ అన్నారు. ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఎక్కువ అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉన్న జిల్లా అని, జిల్లాలో 100 కిలోమీటర్ల మేర గోదావరి నది పరవాళ్ళు, ఎక్కువమంది పర్యాటకులను ఆకర్షించే పర్యాటక ప్రాంతాలకు ములుగు జిల్లా కేంద్ర బిందువుగా ఉందని మంత్రి కొనియాడారు. మానవుడు నివసించే పరిసర ప్రాంతాలు పచ్చదనంగా, స్వచ్ఛదనంగా ఉంటేనే జీవన ప్రమాణాలు పెరుగుతాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని, మరింత బాధ్యతగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని మంత్రి తెలిపారు. చెట్లను ఎక్కువగా పెంచడం వల్ల సూర్యరశ్మి నేరుగా భూమిపై పడే అవకాశం ఉండదు. కాబట్టి భూగర్భ జలాలు పెరిగే అవకాశం కూడా ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో కుంటలు చెరువుల పరిసర ప్రాంతాలలో చెట్ల పంపకం చేపట్టాలని సూచించారు. సైంటిఫికంగా ఒక ప్రణాళిక బద్ధంగా చెట్ల పెంపకం జరిగేలా చూడాలని జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ను కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలను నాటడం జరుగుతుందని నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా తప్పనిసరిగా చూసుకోవాలని సూచించారు. మొక్కలను కాపాడే బాధ్యత కేవలం అధికారులదే కాదని ప్రతి ఒక్కరి తప్పనిసరి విధులలో మొక్కలను కాపాడడం ఒక భాగం అని పేర్కొన్నారు. మొక్కలు ఎక్కువగా ఉన్నచోట సమృద్ధి అయిన వర్షపాతం నమోదవుతుందని వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని నగర ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉండటానికి ప్రధాన కారణం పచ్చదనమే అని , దానితో పాటుగా నివసించే ప్రదేశాలు పరిశుభ్రంగా చూసుకుంటే ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురికారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం పాటిస్తే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని , పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోకపోతే అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి శ్రీకారాం చుట్టిందని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెట్లను బాధ్యతయుతంగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలోడి ఎస్ పి రవీందర్, మండల ప్రత్యేక అధికారి విజయ చంద్ర, ఎంపి డి ఓ, సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేసిన జిల్లాప్రెస్ క్లబ్ సభ్యులు



ములుగు, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల సమస్యలపై ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన జర్నలిస్టులు మంగళవారం ఉదయం మంత్రి సీతక్కకు విలేకరుల సమస్యలుపరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎనగందుల కొమురయ్య మాట్లాడుతూ జిల్లాలోని విలేకరులు గత 15 సంవత్సరాలుగా ఇళ్లు,ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, గత రెండు సంవత్సరాల క్రితం సుప్రీంకోర్టు జర్నలిస్టులకు సానుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం ఇంటి స్థలాలను ఇవ్వక పోవడంతో నిరాశ చెందామన్నారు. డిసెంబర్ లో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులలో మళ్ళీ ఆశలు చిగురించాయని, ములుగు జిల్లా, మండల కేంద్రాలలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, అక్రెడిటేషన్లతో సంబంధం లేకుండా జే.హెచ్.ఎస్ పథకం కింద అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రభుత్వ, ప్రైవేటు, కార్పోరేట్, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులన్నింటిలోనూ క్యాష్ లెస్ వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని కోరారు. మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో వివిధ కులాలకు చెందిన విలేకరులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా పథకాలను వర్తింపచేసేలా చూడాలన్నారు. జనవరి నెలలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సమీపంలో ప్రెస్ క్లబ్ కోసం భూమి పూజ చేసిన స్థలంలో భవనాన్ని వెంటనే నిర్మించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గతంలో అక్రిడిటేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు ఇప్పటివరకు అక్రిడిటేషన్లు మంజూరు చేయలేదని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్లను అందించేలా జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ లకు ఆదేశాలు ఇవ్వాలని ములుగు జిల్లా ప్రెస్ క్లబ్ అండ్ వెల్ఫేర్ సొసైటీ తరపున మంత్రికి వినతిని అందజేశామని తెలిపారు. ఈ విషయంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఉపాధ్యక్షుడు చుంచు రమేష్, జాయింట్ సెక్రటరీ ఆలుగొండ రమేష్, కోశాధికారి సంగ రంజిత్, కమిటీ మెంబర్లు ఆవుల వెంకన్న, చల్లగురుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణం, వైకుంఠ ధామంల పరిశీలన



### పాల్గొన్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం జిల్లా ఇంఛార్జి

గోవిందరావు పేట, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి ఐదు రోజులపాటు చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ జిల్లా ఇంఛార్జి అధికారి ఎస్. క్రిష్ణ ఆదిత్య, లేబర్ డైరెక్టర్, ఉపాధి శిక్షణ, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తొ కలసి మంగళవారం గోవిందరావు పేట మండలం చల్వాయి లోని పల్లె ప్రకృతివనం, క్రీడా ప్రాంగణం, వైకుంఠ ధామం లను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ఆకర్షణీయమైన మొక్కలను నాటాలన్నారు. వైకుంఠ ధామం లో ఉన్న ఇంకుడు గుంతలోకి వర్షపు నీరు పోయే విధంగా భూమిని స్లోప్ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. డి. ఓ., గ్రామ పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది

### జయశంకర్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి నివాళులర్పించిన మంత్రి సీతక్క



ములుగు, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): మంగళవారం ములుగు జిల్లా కేంద్రములో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోలెం, తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తిండిపోయే వ్యక్తి జయశంకర్ సార్. ఉద్యమకారుడి నుండి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచ లంచలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ, రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయినారు. అందరి హృదయాలలో నిలిచారు అని మంత్రి సీతక్క గారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రో. జయశంకర్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నేరేడుచర్ల పురపాలక సంఘ కార్యాలయం నందు ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి, మరియు కార్యాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సమస్యల పరిష్కారానికి పరిశోధనలే ప్రధానం

### – ప్రభుత్వ పాలనా విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ పింగళీ నరసింహారావు
### – విభాగాదిపతి ప్రో. శ్రీనివాస్ రావు ఆధ్వర్యం లో రెండో రోజు కార్యక్రమం



హన్మకొండ కేయు, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనర్థం విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీహెచ్డీ విద్యార్థులకు ఐదు రోజుల గేస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం రెండోరోజులో భాగంగా ప్రభుత్వ పాలన రిటైర్డ్ ప్రొఫెసర్ పింగళీ నరసింహారావు హాజరై పరిశోధన – నిశపాక్షికత శాస్త్రీయ పద్ధతులు అనే అంశం పై మాట్లాడుతూ సమాజంలో సమస్యల పరిష్కరానికి సామాజిక శాస్త్ర పరిశోధనలు ప్రధాన భూమికను పోసిస్తాయని ఈ పరిశోధనలో నిశపాక్షికత, శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేశించాలని తెలియచేసారు. ఈ శాస్త్రీయ పరిశోధనల ద్వారానే ఒక శాస్త్రం నుండి మరొక శాస్త్రం పుట్టుకకు కారణభూతామ వుతాయాని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొఫెసర్ మరియు చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను,డాక్టర్ ఉమా శంకర్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# చరిత్ర విభాగంలో ఐటికాల వసంతకు డాక్టరేట్

### ప్రకటించిన కె.యూ పరీక్షల నియంత్రణాధికారి



హన్మకొండ కేయు, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనిర్సిటీ చరిత్ర విభాగం పరిశోధకురాలు ఇటికాల వసంత డాక్టరేట్ సాధించారు. చరిత్ర విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ పర్యవేక్షణలో "తెలుగు ప్రాంతంలోని మాతంగి సంస్కృతి – ఒక పరిశీలన" అనే అంశంపై చేసిన పరిశోధనకు గానూ డాక్టరేట్ ప్రకటించినట్లు కె.యూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య నరసింహాచారి తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన వసంత పలు పరిశోధన పత్రాలను కూడా ముద్రించారు. ఈ సందర్భంగా ఇటికాల వసంతను చరిత్ర విభాగం బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు అత్యధిక స్థానాలు కేటాయించాలి

**బీసీ కుల గణన చేసి ఎన్నికలు నిర్వహించాలి**

**కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్'ను అమలు చేయాలి**

**అచ్చునూరి కిషన్ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు**



ములుగు ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్'ను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, అలాగే రాష్ట్ర జనాభాలో అత్యధికంగా 66 శాతం ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కేటాయించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టెలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. 1993 ఆగస్టు 14న ఏర్పాటైన బీసీ కమిషన్. కానీ ఆనాటి కాలం నుంచి నేటి వరకు బీసీలు ఓటర్లుగానే మిగిలిపోతున్నారే తప్ప, రాజ్యాధికారంలో, అభివృద్ధిలో, అన్ని రంగాల్లో అమడ దూరంలో ఉండడం అగ్రకుల పాలకుల పెత్తనమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో బీసీ యువత, ప్రజలు, ఓటర్ల పాత్ర వెలకట్టలేనిది. కావున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ'లకు అత్యధిక స్థానాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను అని కిషన్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

# స్వరాష్ట్ర సాధనోద్యమానికి దిక్సూచీ ప్రొఫెసర్ జయశంకర్

**జయంతి వేడుకల్లో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హన్మకొండ, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కెసిఆర్ కి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ అండగా దిక్సూచిగా నిలిచిన వ్యక్తి, తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏకశిలా పార్కును ప్రొఫెసర్ జయశంకర్ సర్ పేరు స్మృతి వనంగా మార్చడం జరిగింది, ఆ మహనీయుని ఆశయాల సాధనలో కొనసాగుతాం, నీళ్ళు నిధులు నియామకాలు నినాదంతో తెలంగాణ సమాజానికి జరిగిన అన్యాయాన్ని వివరించిన ఉద్యమ రథసారధి, బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ సర్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ సర్ స్మృతి వనం(ఏకశిలా పార్కు) లోని జయశంకర్ సర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హసన్పర్తి మండలం భీమారం కేంద్రంలోని జయశంకర్ సర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, రంజిత్ రావు, సంకు నర్సింగ్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్లు జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, లక్ష్మీ నారాయణ, బాబు రావు, డివిజన్ అధ్యక్షులు మనోజ్, సదాంత్, కోటేశ్వర్ రావు, ఖలీల్, సీనియర్ నాయకులు నయీమొద్దీన్, రవీందర్ రావు, పరుశురాములు, జానకీ రాములు, విజయ్,శ్యామ్ సుందర్ రెడ్డి, మహేష్, రఘు, రామ్మూర్తి, బుద్దె వెంకన్న, సంపత్, రాజు, ఇస్మాయిల్, రమేష్, కిట్టు, మహమూద్, విద్యార్థి సంఘాల నాయకులు గంద్రకోట రాకేష్ యాదవ్, వీరస్వామి, అనిల్, ప్రణయ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు యువతకు స్ఫూర్తి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె మల్లేశం**




ములుగు, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ జాతిపిత మరియు సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె మల్లేశం పేర్కొన్నారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి ఉదయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించి జయశంకర్ యొక్క ఉద్యమ నిర్మాణం, రాజకీయ పోరాటం, సామాజిక నిర్మాణం వంటివి భావి తెలంగాణకు దిశ దశ నిర్దేశం చేస్తాయని పేర్కొన్నాడు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమాన్ని సకల జనుల ఉద్యమంగా మార్చిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని తెలిపారు.రాజనీతిశాస్త్ర విభాగధి పతి డాక్టర్ పి. ఉదయశ్రీ మాట్లాడుతూ మూడు దశల్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలుగు విభాగపతి డాక్టర్ బి బాలయ్య మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు సాధనకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఏకైక మార్గమని తెలిపిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అన్నాడు. వాణిజ్య శాస్త్ర విభాగధిపతి సిహెచ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ భాష యాస మాదలికాన్ని ఉన్నతీకరించిన వ్యక్తి జయశంకర్ సార్ అని పేర్కొన్నాడు. ఇంగ్లీష్ విభాగ్యపతి డాక్టర్ కవిత మాట్లాడుతూ నేడు స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్న తెలంగాణ ప్రజలకు జయశంకర్ సార్ ఆదర్శవంతమని అన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జె. సోమన్న మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆశలు ఆశయాలను ప్రతి విద్యార్థి తూచా తప్పకుండా పాటించినప్పుడు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అభిలాషించాడు.అర్థశాస్త్ర విభాగాధిపతి డి రాధిక వందన సమర్పణ చేస్తూ జయశంకర్ సార్ క్రమశిక్షణ, నడవడిక అందిపుచ్చుకోవడానికి ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించాలని కోరుకున్నారు. వంద మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి నాగమణి, డాక్టర్ కే సరిత,డాక్టర్ బి. శిరీష, డాక్టర్ ఎం. అనిల్ కుమార్, డాక్టర్ పి. విజిత, డాక్టర్ జై. శంకర్, డాక్టర్ బి.జగదీష్, ఆర్. తేజోలత, టి. శ్రీను, హెచ్. రమేష్, ఎస్. రమేష్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది కె.లక్ష్మి, ఎస్కే షరీఫా వి. ఐలయ్య, మహేందర్, పరమేష్, కవితలు పాల్గొన్నారు

# వాయనాడ్ బాధితులకు అండగా నిలుద్దాం

**సిపిఐఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు**



మహబూబ్ నగర్ జిల్లా, ఆగస్ట్ 06 (తీన్మార్ న్యూస్): కేరళలోని వాయనాడ్ వరద బాధితులకు అండగా నిలుద్దామని సీపీఐఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు అన్నారు. వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనాపురం మండలం కేంద్రంలో బాధితులకు చేయూతను అందించేందుకు మండల కేంద్రములో మంగళవారం నాడు విరాళం సేకరణ చేపట్టారు. మొత్తం 6.000 విరాళాలు సేకరణ అయిందని తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడారు. కొండ చరయలు విరిగి పడి వందలాది మంది మరణించడమే కాకుండా వరదలో ఎంతో మంది గల్లంతు కావడం చాలా ఘోరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆత్మీయ కుటుంబాలను కోల్పోయిన కుటుంబాలు కోలుకోవాలని ఆకాంక్షించారు. సేకరించిన నిధులను వారికి అందేవరకు పార్టీ శాఖ చొరవ తీసుకుంటుందని వెల్లడించారు. వారి కుటుంబాల పట్ల దాతలు సహకారం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా విరాళాలు అందిన వారికీ ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం పార్టీ మండల నాయకులు కోటకొండ చెన్నయ్య, చీర్ల ప్రసాద్, చిరంజీవి. మొగిలి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# అటవీశాఖ కార్యాలయంలో ప్రొ. జయశంకర్ జయంతి వేడుకలు




తాడ్వాయి, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని టెరిటోరియల్ విభాగం అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ సార్ వేడుకలు నిర్వహించారు అనంతరం ఆంటీ ప్లాస్టిక్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టెరిటోరియల్ ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వలన ప్రపంచంలోని ప్రజల ప్రాణాలు ముప్పులో ఉన్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి హానికరం మాత్రమే కాదు, వరదలకు కారణంగా మారనున్నాయని పలు నివేదికలు వెల్లడించారు. ప్లాస్టిక్ నిషేధించడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు బీస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

**ఇది ప్రజా పాలన ప్రజలందరికి న్యాయం చేస్తాం**

**పట్టణంలోని హౌసింగ్ కాలనీని పరిశీలించిన మంత్రి ఉత్తమ్**

**కాలనీలో 2,160 గృహాలు 3 నెలల్లో పంపిణీ**

**కేసీఆర్ డబుల్ బెడ్రూం పథకం ఒక అభూత కల్పన**



హుజుర్నగర్, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వచ్చే ఐదేళ్లలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్నగర్ పట్టణంలోని రామస్వామి గుట్టలోని హౌసింగ్ కాలనీని పరిశీలించిన అనంతరం ఉత్తమ్కుమార్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా హౌసింగ్ రంగాన్ని గత బీఆర్ఎస్ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూమ్ హౌసింగ్ స్కీమ్ చుట్టూ ఒక హైప్ క్రియేట్ చేయబడిందని, వాస్తవానికి అది ఒక అభూత కల్పన మరియు బోలు వాగ్దానం అని నిరూపించబడిందని అన్నారు. కెసిఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఇళ్లులేని ప్రజలను మోసం చేసిందని, వాటిని పంపిణీ చేయలేదని



ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన బలహీన వర్గాల ఇళ్ల ప్రాజెక్టులను కేసీఆర్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు.హుజూర్నగర్ పట్టణంలో 2,160 యూనిట్లతో ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టును 2013–14లో తాను కాంగ్రెస్ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన విషయాన్ని ఉత్తమ్కుమార్ రెడ్డి గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును 10 సంవత్సరాలు ఆపేసిందని, 2023 డిసెంబర్లో అధికారంలోకి వచ్చిన వెంటనే, నేను ప్రాజెక్టులను పునరుద్ధరించి, పనులను వేగవంతం చేసానని అవి ఇప్పుడు అధునాతన దశలో ఉన్నాయని అన్నారు. వచ్చే మూడు నెలల్లో 2,160 యూనిట్లను నిరాశ్రయులకు అందజేసే అవకాశం ఉందన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యతనిస్తోందని ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. ఈ పథకం కింద ఒక్కో నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ల చొప్పున రూ. 22 వేల కోట్లతో మొత్తం 4.5 లక్షల ఇళ్లను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని ఈ ఇళ్లు 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్సిసి రూఫింగ్, వంటగది మరియు టాయిలెట్తో ఉంటాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణ పథకానికి రూ. 7,740 కోట్లు కేటాయించారు. ఇంకా, భూమిని కలిగి ఉన్న అర్హులైన వ్యక్తులకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించబడు తుందని అన్నారు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వర్గాలకు చెందిన వ్యక్తులు రూ. 6 లక్షలు అందుకుంటారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) వంటి కేంద్ర గృహ నిర్మాణ పథకాల్లో కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శిం చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్, బీజేపీలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ప్రచారంపైనే దృష్టి సారిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని విశ్వసిస్తోంది. ఈ కారణంగానే లక్ష్యాల సాధనకు స్పష్టమైన గడువు విధించడంతో పాటు ప్రతి హామీని నెరవేర్చేందుకు తగినన్ని బడ్జెట్ కేటాయింపులు చేశామన్నారు.అనంతరం హుజూర్ నగర్ పట్టణంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, ఐటీఐ కళాశాల ఏటీసీ సెంటర్ వర్క్షాప్ శంకుస్థాపన, క్రిస్టియన్ శ్మశాన వాటిక పనుల పరిశీలన, టౌన్హాల్, 100 పడకల ప్రభుత్వాసుపత్రి, భవన నిర్మాణ పనులను పరిశీలించారు. స్టేడియం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, హుజూర్నగర్ పట్టణంలోని ఎన్జీవో కాలనీలో టీయూఎఫ్ఐడీసీ పనులకు శంకుస్థాపన చేశారు. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకుని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు న్యాయ, రాజకీయ పోరాటంలో విశేష సహకారం అందించిన ఉత్తమ్కుమార్రెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు.

# కళాకారుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గద్దర్ వర్ధంతి సభ

**ఆటపాటలతో ఉర్రూతలూగిన వేదిక ప్రాంగణం**

**అంబేద్కర్ విగ్రహం నుండి డప్పు వాయిద్యాలతో ర్యాలీ**

**ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు బాదం ప్రవీణ్**



ములుగు, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న అధ్యక్షతన జరిగిన గద్దర్ మొదటి వర్ధంతి సభ జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్లో విజయవంతంగా జరిగింది. అనంతరం ప్రధాన వక్తలుగా బాదం ప్రవీణ్, ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాయుధ పోరాటంలో పనిచేసి తన ఒంటిలో తూటాలు ఉన్నా కూడా ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం ప్రకారం ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామ గ్రామాన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాలుకు గజ్జగట్టి గోసి గొంగడేసి ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషించినారు.

1949లో జన్మించిన విఠల్రావు అలియాస్ గద్దర్ చిన్నతనంలో హాస్టల్లోనే చదువుకొని భూస్వామ్య బూర్జువా పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాటం చేసి దున్నే వాడికి భూమి కావాలని ఉద్యమం నిర్వహించిన చరిత్ర గద్దర్ కున్నది. ప్రపంచంలోనే గుర్తింపు పొందిన కవి కళాకారుడు



జననాట్యమండలిలో పనిచేసి చివరి రక్తం ప్రజల కోసం ధారబోసి వీర మరణం పొందిన మహోన్నతమైన వ్యక్తి గద్దర్ అని వారన్నారు. సభాధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ గద్దర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్పించాలని, ములుగు కేంద్రంలో మరియు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని, అలాగే ప్రభుత్వం అధికారికంగా గద్దర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సభలో అతిధుల సమక్షంలో సీనియర్ కళాకారులు డా. పోరిక సామ్యూల్ నాయక్, ములుగు గద్దర్ పోలేపాక యాకయ్యలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజయ్య, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు జన్ను రవి మాదిగ, జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు సుంచు రవి, సీనియర్ కళాకారులు డాక్టర్ సామ్యల్ నాయక్, కళాకారుడు వెంకట్ రామ్ నాయక్, మహిళా సంఘం నాయకులు ఝాన్సీ మరియు మున్ని ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణన్న, పిఎసిఎస్ డైరెక్టర్హో బైకని సాగర్, ఎంపీటీసీల ఫోరం నాయకులు పోరిక విజయ్ కుమార్. కళాకారులు రాగుల శంకర్, మోతే రమేష్, ఉపేందర్ బత్తుల, చుంచు రాజేందర్, గద్దల రాజేందర్, ఇనుముల మల్లయ్య, గుండ మీద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం

**పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ సోదా అనిత రామకృష్ణ**



పరకాల, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపల్ లో చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం తాగునీరు – వర్షపు నీటి సేకరణ కార్యక్రమం పరకాల దామెర చెరువును, పరకాల రాజీపేటలోని పంప్ హౌస్ లను పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, నల్లెల జ్యోతి అనిల్ కుమార్, అడుప రాము, బెజ్జకి పూర్ణ చారి, పసుల లావణ్య రమేష్, శనిగారపు రజిని నవీన్, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ హరిప్రసాద్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ముఫినా ఫాతిమా హమీద్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీలో బ్యాంకుల, అధికారుల తప్పులతో రైతులను బలి చేయద్దు

### నిబంధనలు సవరించి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి

### రుణమాపి కాని రైతులు కెనేరా బ్యాంకు ముందు ధర్నా




గరిడేపల్లి, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): బ్యాంకు అధికారులు,ప్రభుత్వ అధికారులు చేసిన తప్పులకు రైతులను బలి చెయవద్దని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. అర్హులై వుండి రుణ మాఫీకాక రైతులు ఇబ్బంది పడుచున్నారని, సాగర్ నీళ్లు వచ్చి ముమ్మరంగా వ్యవసాయ పనులు నడుస్తున్న తరుణంలో కూడ, రుణ మాఫీ కి బ్యాంకుల ముందు ధర్నా చేయటం ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన అన్నారు. రుణ మాఫీ కానీ రైతులు గరిడేపల్లి మండలం లోని కల్మల చెర్వు కెనేరా బ్యాంకు ముందు పెద్ద ఎతున్న చేసిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు, రైతులందరు బ్యాంకులలో రెండు లక్షల రూపాయల రుణం తీసుకోండి, మేము అధికారంలోకి రాగానే మాపీ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత, పనికి మాలిన నిబంధనలు పెట్టి, ఒక రైతు అప్పు మాపీ అయితే ఒక రైతు అప్పు మాపీ కాక, మాపీ కాని రైతులు బ్యాంకుల చుట్టూ, ఆఫీస్ ల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతూ మానసికంగా ఆందోళనకు గురి అవుచున్నారని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం వ్యవసాయము కొరకు పట్టాదారు పాస్ బుక్స్ పెట్టి రుణాలు తీసుకున్న ప్రతి రైతు రుణాన్ని రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి ప్రభుత్వం తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకొవాలని ఆయన అన్నారు. గరిడేపల్లి మండలంలో అర్హులై వుండి రుణ మాఫీ రాని వారూ అన్ని బ్యాంకులలో వందల మంది రైతులు వున్నారని ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అధికారులతో విచారణ జరిపించి, అర్హులైన రైతుల రుణాలను మాఫీ చేసి వారిని ఆధుకొవాలని, గత ప్రభుత్వ కాలంలో రుణ మాఫీ కాక, ఇప్పుడు కాక వారు, వారి కుటుంబ సభ్యులు కూడ ఇబ్బంది పడుచున్నారని, ప్రభుత్వానికి రైతు రుణ మాఫీ పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతుల రుణాలను మాఫీ చేసి వారి కుటుంబాలను అర్థికంగా ఆధుకొవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో రైతులు కీసర చిన్న వెంకాయ్యా, జానపటి కొల్లయ్య, జక్కంపూడి శ్రీనివాస్, చప్పిడి శంబిరెడ్డి, పోకల అంజనేయులు, కొత్త చంద్రరెడ్డి, మంగళపల్లి వెంకన్న, ఈద నాగరాజు, చంద్రయ్య, ఆర్తి వెంకన్న, పోకల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 06 (తీన్మార్ న్యూస్): షాద్ నగర్ దళిత మహిళ సునీత పై దాడికి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలి. షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం పేరుతో దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన ,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి ని సర్వీస్ నుండి తొలగించాలి కేవలం సస్పెండ్ చేసి, అటాచ్ చేస్తే కుదరదు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. ఆయన పై మర్డర్ కేసు నమోదు చేయాలి. బాధిత దళిత మహిళ కు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి. ఈ నాలుగు డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇవి అమలయ్యేంత వరకు డీఎస్పీ వనపర్తి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమం సుదీర్ఘ పోరాటం చేస్తుంది అని ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ పత్రిక ముఖంగా తెలిపారు.



# బంగ్లాదేశ ఉద్యమాన్ని నడిపిన 26 ఏండ్ల యువకుడు

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూల్చింది ఓ 26 ఏండ్ల విద్యార్థి నాయకుడు. చిన్న ఆందోళనగా మొదలైన రిజర్వేషన్ల ఉద్యమం ఏకంగా ప్రధాని హసీనా భవితవ్యాన్ని అంధకారంలోకి నెట్టింది. ఆందోళనల్లో బంగ్లాదేశ్ పతాకాన్ని నుదుటకు కట్టుకొని తరచూ మీడియాలో కనబడేవాడు. అతడే మొత్తం ఉద్యమాన్ని సమన్వయం చేశాడు. అతడే ఢాకా విశ్వవిద్యాలయంలో సోషియాలజీ విద్యార్థి నహిద్ ఇస్లామ్. 30 శాతం రిజర్వేషన్ చట్టానికి వ్యతిరేకంగా నహిద్ ఇస్లామ్ తీవ్ర పోరాటం చేశాడు. బంగ్లాదేశ్‌ను కుదిపేసిన ఆ ఉద్యమం నడిపింది నహిద్ ఇస్లామే. రిజర్వేషన్ విధానంలో సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆ డిమాండ్ చివరకు హసీనా ప్రభుత్వాన్ని కూల్చివేసింది. నహిద్ కు మానవ హక్కుల కార్యకర్తగా కూడా గుర్తింపు ఉన్నది. విద్యార్థ ఉద్యమ సంఘానికి జాతీయ కోఆర్డినేటర్‌గా ఉన్నాడు. ఫ్రీడం ఫైటర్ల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని సుప్రీం తీర్పును ఇవ్వడంతో నహిద్ ఇస్లామ్ ఉద్యమం చేపట్టాడు. ఆ కోటా వివక్షపూరితమైందన్నాడు. ప్రభుత్వ ఉద్యోగాలను పొందేందుకు రాజకీయంగా ఆ విధానం అమలు చేస్తున్నట్టు ఆరోపించాడు. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీకి వ్యతిరేకంగా నహిద్ తన పోరాటాన్ని సాగించాడు. ప్రధాని హసీనా విద్యార్థి నాయకులను ఉగ్రవాదులుగా పోల్చడంతో.. నహిద్ ఉద్యమాన్ని మరింత తీవ్రం చేశాడు. షాభాగ్‌లో నిరసనకారుల్ని ఉద్దేశిస్తూ.. విద్యార్థులు కట్టెలు పట్టుకున్నారని, ఒకవేళ కర్రలు పనిచేయకుంటే ఆయుధాలు పట్టుకుంటారని హెచ్చరించాడు. జూలై 19వ తేదీన సుమారు 25 మంది నహిద్ ఇస్లామ్‌ను ఇంటి నుంచి ఎత్తుకెళ్లారు. అతని కండ్లకు గంతలు కట్టి, చేతులకు బేడీలు వేసి వేధించారు. రెండు రోజుల తర్వాత పూర్బాచల్ వద్ద ఉన్న ఓ బ్రిడ్జ్ కింద అతన్ని అపస్మారక స్థితిలో గుర్తించారు. జూలై 26వ తేదీ మరోసారి కూడా




అతన్ని కిడ్నాప్ చేశారు. గోనోసహస్త్య నగర్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న సమయంలో అతన్ని అపహరించారు. నహిద్‌ను ఎత్తుకెళ్లలేదని ఢాకా డిటెక్టివ్ పోలీసులు వెల్లడించారు. నేటి సాయంత్రం నహిద్, ఇతర విద్యార్థి నాయకులు ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్‌తో భేటీ కానున్నారు. ఈ విద్యార్థుల బృందం సైన్యం లేదా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని అంగీకరించడంలేదు. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనిస్ చీఫ్ అడ్వైజర్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. విద్యార్థి ఉద్యమం ఆమోదం లేని ఏ ప్రభుత్వాన్ని అంగీకరించబోమని నహిద్ ఫేస్‌బుక్ పోస్టులో పేర్కొన్నాడు. 1998 సంవత్సరంలో ఢాకాలో నహిద్ జన్మించాడు. అతడి తండ్రి ఓ టీచర్. ఈ ఉద్యమంలో పాల్గొన్న నహిద్ సోదరుడు నఖిబ్ తన అన్న గురించి చెబుతూ "అతడు ఎప్పుడూ దేశంలో మార్పు రావాలని ఆకాంక్షించేవాడు. అతడిని పోలీసులు అరెస్టు చేసి.. స్పృహతప్పేలా హింసించారు. ఆ తర్వాత రోడ్డుపై పారేశారు.

# అక్టోబర్ 1 నుంచి ఉప్పల్ ఎలివేటర్ కారిడర్ పనులు ప్రారంభం

మేడ్చల్: అరెండ్ల నుండి ఉప్పల్ ఎలివెటర్ కారిడార్ పనులు నిర్లక్ష్యం గురైందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కేటీఆర్ ఇంగ్లీష్ లో మాట్లాడడం, సెల్పిలు దిగడం తప్పా, హైదరాబాదు నగరాన్ని అభివృద్ధి చెయ్యలేదు. గతంలో ఇదే నియోజకవర్గం నుండీ గెలిచిన రేవంత్ రెడ్డి ఉప్పల్ వెలివేటర్ కారిడార్ పనులు పై అనేక సార్లు పార్లమెంట్ లో మాట్లాడాడు. ఈ మధ్య కాలంలో కేంద్ర మంత్రినీ నితిన్ గడ్కారీనీ కలిసి చెప్పాను. ఆరెండ్ల నుండి ఉప్పల్ వెలివేటర్ కారిడార్ పనులు నిర్లక్ష్యానికి గురైంది అని చెప్పాను. కొత్త టెండర్లతో పనులకి అవకాశం ఇచ్చారు....ఇంకో 200 నుండి 300 కోట్ల వరకు పెరుగుతుందని అన్నారు. వర్ష కాలంలో రోడ్లన్ని దెబ్బతిన్నాయి వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంత ప్రజలు భాగ ఇబ్బందులు పడుతున్నారు అని నాకు తెలుసు. నేను మాట ఇస్తున్నా వచ్చే 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం. పదేండ్ల పాటు పాలించిన గత ప్రభుత్వం పనులు చెయ్యకుండా నిర్లక్ష్యానికి గురి చేసింది. లక్ష కోట్లు పెట్టీ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలింది. మూసీ నది అభివృద్ధికీ మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది.... ప్రపంచ బ్యాంకుతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతాడు.. నిధులు తెచ్చి మూసీనీ అభివృద్ధి చేస్తాం. 31 వేళ కోట్లతో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది. చైనా లో 57 అంతస్తుల హోటల్ 30 రోజుల్లోనే కట్టారు. దేశంలోని మొట్టమొదటి హోం మంత్రి, సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించింది. అసెంబ్లీలో మేము మహిళలను కించ పరచలేదు. మా ప్రభుత్వంలో పదవులు అనుభవించి పార్టీ మారిన వ్యక్తీ సబిత ఇంద్రారెడ్డి. మా ప్రభుత్వం మహిళలను గౌరవిస్తుంది... మహిళలకు రెండు పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది. 65 గంటల్లో 45 గంటలు ప్రతిపక్ష నేతలే మాట్లాడారు. అసెంబ్లీకి రాని వ్యక్తికీ ఎమ్మెల్యే పదవీ అవసరమా. టోపీ పెట్టుకొని తిరుగుతున్న వ్యక్తి కెసిఆర్.... ఆయన వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలి. ఉప్పల్ ఎలివేటర్ కారిడార్ పనులు అక్టోబర్ 1 నాడు ప్రారంభిస్తున్నాము. 18 నుండి 20 నెలల్లో పూర్తి చేసి చూపిస్తానని అన్నారు. ...

# ఇక సెమీ డీలక్స్... బస్సులు

నిజామాబాద్: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. దేశ రాజధాని ఢిల్లీ నుంచి మొదలైంది. సామాన్యుడు సీఎం అయినట్లు.. ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ సీఎం అయ్యాక.. ఢిల్లీలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కలిపచారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని తమిళనాడులో సీఎం స్టాలిన్ కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అమలు చేస్తున్నారు. తర్వాత కర్ణాటక, తెలంగాణలోనూ ఫ్రీ బస్ ప్రారంభించారు. త్వరలో ఏపీలో కూడా అమలు చేయబోతున్నారు. ఇటీవలి ఎన్నికల సమయంలో టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే మహిళలకు ఫ్రీ బస్ కల్పిస్తామని తెలిపారు. అయితే ఉచిత ప్రయాణం ఢిల్లీ, తమిళనాడులో సమర్థవంతంగానే అమలవుతోంది. కర్ణాటక, తెలంగాణలో మాత్రం రోడ్డు రవాణా సంస్థలను నష్టాల్లోకి నెడుతున్నాయి. ఇటీవలే కర్ణాటక ప్రభుత్వం రవాణా చార్జీలు 20 శాతం పెంచాలని నిర్ణయించింది. ఈమేరకు ఆర్టీసీ ఎండీ ప్రభుత్వానికి ప్రతిపాదన చేశారు. దీనిపై విమర్శలు రావడంతో అక్కడి ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు సమాచారం. ఇక తెలంగాణ పరిస్థితి కూడా అలాగే ఉంది. మహిళలకు ఉచిత ప్రయాణం కారణంగా నెలకు రూ. 300 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈమేరకు ప్రభుత్వం ఆర్టీసీకి రీఫండ్ చేయాలి. ఈమేరకు బడ్జెట్‌లో కూడా ఉచిత ప్రయాణానికి రూ. 3,300 కోట్లు కేటాయించింది. అయితే బస్సుల రోజువారీ నిర్వహణకు డబ్బులు లేకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. వాహనాల్లో డీజిల్, బస్సుల మరమ్మతు, స్పేర్ పార్ట్స్ కొనుగో లు కోసం కూడా డబ్బులకు కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఆదాయం మార్గంపై ఆర్టీసీ దృష్టిపెట్టింది. మహిళలకు ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ నెలకొంది. దీంతో డబ్బు చెల్లించి టికెట్లు కొనేవారు సీటు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారానికి యాజమాన్యం త్వరలో 300 సెమిడీలక్స్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. వీటిలో ఎక్స్‌ప్రెస్ కంటే 5?6% ఎక్కువ, డీలక్స్ కంటే 4% తక్కువగా ఛార్జీలు ఉంటాయి. ఎక్స్‌ప్రెస్‌లతో పోలిస్తే సీట్లు ఎక్కువగా ఉంటాయి. తెలంగాణలో ఉచిత ప్రయాణం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే అమలు చేస్తోంది. దీంతో సెమి డీలక్స్‌లో ఉచిత ప్రయాణం ఉండదు. కొత్తగా కొనుగోలు చేసే ఈ సెమి డీలక్స్ బస్సులను ఎక్స్‌ప్రెస్ రూట్లలో నడపనున్నారు. ఈమేరకు టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. మహిళల ఉచిత ప్రయాణం రద్దీ కారణంగా సెమి డీలక్స్, మెట్రో డీలక్స్ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ఈ బస్సులను రోడ్డెక్కించే యోచనలో ఉంది. ఈమేరకు 300 కొత్త సెమి డీలక్స్ బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిసింది. మహాలక్ష్మి పథకం కారణంగా రోజువారీ ఆదాయం తగ్గడంతోనే ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు లక్ష్యం. లక్ష పేరిట స్కీం అమలు చేస్తున్నా.. ఆమేరకు ఆదాయం రావడంలేదు. ప్రతీ డిపో ఆదాయం రోజుకు రూ. లక్ష ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, ప్రయాణికుల్లో 80 శాతం మహిళలే ఉంటున్నారు. దీంతో ఆదాయం రావడంలేదు. కొత్తగా వచ్చే సెమి డీలక్స్ బస్సులను పట్టణాల్లో నడుపనున్నట్లు సమాచారం. పట్టణ ప్రాంతాల్లో అవసరం లేకున్నా.. మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసీ గుర్తించింది. చిన్న చిన్న పనికి కూడా ఫ్రీబస్ ఉందని ఎక్కుతున్నారు. ఇక కొందరు మహిళలు బస్సుల్లో జడలు వేసుకోవడం, ఉల్లిపాయల పొట్టు తీయడం, బ్రెష్ చేసుకోవడం వంటి వీడియోలు వైరల్ అయ్యాయి. ఆర్టీసీ సెమీ డీలక్స్ ఆలోచన చేసినట్లు తెలిసింది.

# ఎమ్మెల్యేల మధ్య గ్యాప్...

హైదరాబాద్: తెలంగాణ కమలంలో అంతర్గత విభేదాలు రాజుకుంటున్నాయి. పార్టీ నేతలు ఒకరిపై ఒకరు అంతర్గతంగా రగిలిపోతున్నారు. ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలకు రాష్ట్ర నాయకత్వం సరైన ప్రోత్సాహం అందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు బీజేపీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కనీసం రాష్ట్ర నాయకత్వం దిశానిర్దేశం చేయలేక పోతుందట. తాజాగా జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సభలో మాట్లాడేందుకు పార్టీ రాష్ట్ర నాయకత్వమే సబ్జెక్ట్ ప్రిపేర్ చేసి ఇవ్వగా? బీజేపీలో మాత్రం అలాంటి పరిస్థితి లేదట. తెలంగాణ కాషాయ పార్టీలో అధికార ప్రతినిధుల జాబితా చెప్పుకోవడానికి చాలా పెద్దగానే ఉన్నా? రాష్ట్ర నాయకులకు కనీసం సబ్జెక్ట్ ప్రిపేర్ చేసి ఇచ్చే పరిస్థితి లేదట. గెలిచిన పార్టీ ఎమ్మెల్యేలను కూడా కాషాయ పార్టీ నేతలు ఓన్ చేసుకోలేకపోతు న్నారన్న టాక్ వినిపిస్తోంది. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులుగా ఉన్న నలుగురు.. ఇప్పటి వరకు ఏ ఎన్నికల్లో గెలిచిన దాఖలాలే లేవు. స్టేట్ బీజేపీ జనరల్ సెక్రటరీలుగా ఉన్న ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, దుగ్యాల ప్రదీప్ రావు, బంగారు శృతి ఎవరికి వారు ఉనికి కోసం పోరాటం చేస్తున్నారనే విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర సారథి కిషన్ రెడ్డి రుణమాఫీపై రైతు హెల్ప్ లైన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంపై ఎమ్మెల్యేలకు కనీస సమాచారం లేదట. ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతులు అంటూ విడుదల చేసిన పోస్టర్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఫోటో తప్ప మిగతా వారి ఫోటోలు ముద్రించలేదు. ఇది కాస్తా అగ్గి రాజేసింది. బీజేపీ శాసనసభాపక్ష నేత పదవి పార్టీలో కీలకమైన పదవి. బీజేఎల్పీ నేతగా మహేశ్వర్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బీజేఎల్పీని రాష్ట్ర నాయకత్వం పట్టించుకోవడం లేదని పార్టీ ఎమ్మెల్యేలే అసహన వ్యక్తం చేస్తున్న పరిస్థితి. రైతు రుణమాఫీపై అసెంబ్లీ వరకు బీజేఎల్పీ నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు పాదయాత్ర చేశారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం డైరెక్షన్స్ లేకపోవడంతో.. పలువురు ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రుణమాఫీ కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో బీజేపీలో అసలు ఎం జరుగుతోందనే చర్చ నడుస్తోంది. పార్టీ నుంచి క్లారిటీ లేకపోవడంతో? ఎమ్మెల్యేలకు సరైన దిశానిర్దేశం అందడం లేదని పలువురు పార్టీలో గుసగుసలాడుకుంటున్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు పార్టీలో నేతలు వ్యవహార శైలి ఉందని కేడర్ లో గుసగుసలు వినిపిస్తు న్నాయి. మొత్తంగా తెలంగాణ బీజేపీలో ఉనికి కోసం ఎవరి ఆరాటం వారిదే అన్నట్లుగా ఉందట. జరుగుతున్న వాస్తవ పరిణామాలపై సరైన నివేదికలు అందకపోవడంతో.. బీజేపీ అధిష్టానం తెలంగాణపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోలేకపోతుందనే టాక్ వినిపిస్తోంది. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలను తమకు అనుకూలంగా మలుచుకోవడంలోనూ నేతల మధ్య విభేదాలతో వైఫల్యం చెందుతున్నారని అసెంబ్లీ వేళ అర్థం అవుతుంది. అంతర్గత వివాదాలను పార్టీ హైకమాండ్ ఏ విధంగా సరిదిద్దుతుందో చూడాలి..!

# కాంగ్రెస్ గూటికి మరో ఆరుగురు

హైదరాబాద్: వరుస దెబ్బలతో బీఆర్ఎస్ రోజురోజుకూ కుదేలవుతోంది. ఎంతగా కట్టుదిట్టం చేసినా ఇప్పటికే పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిపోయారు. ప్రస్తుతం 29 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు ఆ పార్టీలో. సీఎం రేవంత్ రెడ్డి పంతం పట్టారు. ఎలాగైనా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలనందరినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చేందుకు..ఆ పార్టీలో మరో పది మంది ఎమ్మెల్యేలు బయటకు వస్తే పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేసేయొచ్చనే ఆలోచనలో ఉన్నారు రేవంత్ రెడ్డి. త్వరలోనే మరిన్ని వలసలు ఉంటాయని అనుకుంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అగ్రనేతలు తమ పార్టీ వారిని బుజ్జగిస్తున్నారు. ఇకపై వలసలు లేకుండా జాగ్రత్త వహించాలని ..ముందుగానే వారితో సంప్రదింపులు చేస్తున్నారు. మొన్నటికి మొన్న సబితా ఇంద్రారెడ్డి కూడా పార్టీ మారబోతున్నారని పుకార్లు రావడంతో సబితను పార్టీ మారకుండా చేయగలిగారు. పార్టీ మారిన అభ్యర్థులపై ఫిరాయింపుల చట్టం అమలు చేయాలని చూస్తున్నారు. నయానో భయానో చెప్పి ఉన్న ఎమ్మెల్యేలు జారిపోకుండా చేద్దామనే యోచనలో ఉన్నారు. అయితే ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా బీఆర్ఎస్ అగ్రనేతల గుండెల్లో మరో ఆరుగురు ఎమ్మెల్యేలు జారిపోతారనే భయం పట్టుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నాయి. అసెంబ్లీ సమావేశాలలో ఎవరెవరు ఎమ్మెల్యే లు అనుచితంగా ప్రవర్తించారో, ఎవరెవరు అన్ పార్లమెంటరీ వర్డ్స్ వాడారో, సమావేశాలకు ఆటంకం కలిగించిన వారెవరో అనేది సీసీ కెమెరాల ఆధారంగా నివేదికలు తయారవుతున్నాయి. కొత్తగా వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంయమనం కోల్పోయి సభలో ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారు. ఇప్పుడు వీరందరిపై లిస్ట్ రెడీ అవుతోంది. రేవంత్ రెడ్డి ఇటీవల మాట్లాడుతూ ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు చేయబోతున్నట్లు హింట్ ఇచ్చారు. వారంతా పదేపదే సభా నియమాలు ఉల్లంఘించారంటూ త్వరలోనే వారిపై వేటు పడనుందని అనడంతో బీఆర్ఎస్ లీడర్లు అదిరిపోతున్నారు. ఎవరిపై వేటు పడనుందో..ఎవరెవరి సభ్యత్వం రద్దు కానుందో అని ఆందోళన పడుతున్నారు. గతంలో కేసీఆర్ చేసిన పనే ప్రస్తుతం రేవంత్ రెడ్డి కూడా చేయబోతున్నారని సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తల్లో నాటి సీఎంగా ఉన్న కేసీఆర్ అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఇదే అస్త్రాన్ని ప్రయోగించారు. దాని ప్రకారం సభ్యత్వాలను కోల్పోయారు నాటి కాంగ్రెస్ నేతలు. వీరిలో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కుమార్ లు ఉన్నారు. నాటి స్పీకర్ వీరి సభ్యత్వాలను రద్దు చేశారు. సభాహక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని..సభా మర్యాదలు పాటించలేదనే సాకుతో వీరి సభ్యత్వాలను రద్దు చేశారు. ఇప్పుడు కూడా కేసీఆర్ అనుసరించిన వ్యూహమే సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తారా అని అంతా అనుకుంటున్నారు. రేవంత్ వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చేవిగా ఉన్నాయి. ఇప్పుడు ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా సభ్యత్వం కోల్పోతే బీఆర్ఎస్ బలం 23కు పడిపోతుంది. ఇంక ఓ ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిపోతే బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసే ఛాన్స్ ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత డిసెంబర్ నెలలో ఆరు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. తర్వాత పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఓటాన్ బడ్జెట్ సమావేశాలు కూడా తొమ్మిది రోజులు జరిగాయి. ఈ సమావేశాలలో స్పీకర్ విధులకు ఆటంకం కలిగిస్తూ కొందరు బీఆర్ఎస్ నేతలు సభా నియమాలను ఉల్లంఘించారు. సభలో అనుచిత వ్యాఖ్యలు చేశారు. వీళ్ల ప్రవర్తన అంతా ఇప్పుడు సీసీ కెమెరాల సాయంతో పరిశీలించి స్పీకర్ వీరి సభ్యత్వాల రద్దు నిర్ణయం తీసుకుంటారని అంతా భావిస్తున్నారు.

# పెద్దతూండ్లలో తల్లిపాల వారోత్సవాలు

మల్హర్ రావు: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు అంగన్ వాడి టీచర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు తల్లి పాల ప్రాముఖ్యతపై వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. బిడ్డకు తల్లిపాలే సురక్షితంగా,పుష్టికారంగా అన్ని రకాల పోషకాలు అందుతాయన్నారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే ఇతర ద్రవపదార్థాలు ఇవ్వరాదన్నారు. అనంతరం డబ్బా పాలు వద్దు అమ్మ పాలు ముద్దు అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సతీష్, అంగన్ వాడి టీచర్లు అన్నపూర్ణ,సౌజన్య,రమా, భారతి,రజిత, ఆయాలు,ఆశాలు పాల్గొన్నారు.



# విద్యా, వైద్యారంగాలకు పెద్ద పీట

ఖమ్మం: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అంతకుముందు మంత్రి గువ్వలగూడెం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గ్రామంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 140 లబ్ధిదారులకు రూ. 36,35,000 ల విలువ చేసే చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామన్నారు. అంతర్గత సిసిరోడ్లు, డ్రయినేజిల పనులు పూర్తిచేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు అధికారం చేపట్టిన నెల రోజుల్లోపే అమలుచేశామన్నారు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రైతులను రాజులు చేయాలని, రైతు మొఖంలో ఆనందం చూడాలని నెల రోజులలోపే రూ. 31 వేల కోట్లు రైతు పంట రుణమాఫీ చేశామన్నారు. ధరణి తో ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, నెల, నెలన్నర రోజుల్లో ధరణి ని పూర్తి ప్రక్షాళన చేస్తామని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయనున్నట్లు, పాలేరు నియోజకవర్గానికి కొంత ఎక్కువ ఇండ్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. నెలాఖరులోపే రూ. 22 వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టబోతున్నట్లు ఆయన అన్నారు. పేదవారికి ఇండ్ల స్థలాల పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కొరకు దరఖాస్తు చేసిన నెల లోపు మంజూరు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఆడబిడ్డల, రైతుల మొఖంలో ఆనందం చూడడం కోసం ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య ఉప కేంద్రం వద్ద మొక్కలు నాటారు.

అనంతరం మంత్రి చెన్నారం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి సంబంధించి 161 మంది లబ్దిదారులకు రూ. 46.20 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.

# ప్రతి కమతానికి 'భూధార్'నెంబర్

హైదరాబాద్: భూముల నిర్వహణకు సంబంధించి తెలంగాణలో కొత్త చట్టం రాబోతుంది. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం 'ది తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్ బిల్-2024' ముసాయిదాను ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై ప్రజాభిప్రాయాలను సేకరించిన తర్వాత . చట్టంగా మారుస్తామని తెలిపింది. ఆగస్టు 23వ తేదీ వరకు అభ్యంతరాలను సేకరించనున్నారు. ఈ ముసాయిదా ప్రకారం .. తహసీల్దార్లతోపాటు ఆర్డీవోలకూ మ్యుటేషన్ చేసే అధికారం ఇవ్వనుంది. మ్యుటేషన్ సమయంలో విచారణకు అవకాశం కల్పిస్తుండగా తప్పుగా తేలితే మ్యుటేషన్ నిలిపివేసే అధికారాలను కట్టబెట్టనుంది. ప్రతి భూకమతానికి భూ ఆధార్ ఉండనుంది. హక్కుల బదలాయింపు జరగ్గానే గ్రామ పహాణీలో నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. అప్పీల్, రివిజన్‌లకు వెసులుబాటు కల్పిస్తూ బిల్లును రూపొందించారు. ఈ ముసాయిదా బిల్లు పేర్కొన్న వివరాల ప్రకారం .. ప్రతి భూకమతానికి తాత్కాలిక, శాశ్వత భూదార్ (ప్రత్యేక గుర్తింపు సంఖ్య) ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రికార్డులను పరిశీలించి తాత్కాలిక సంఖ్య ఇస్తారు. సర్వే చేసిన తర్వాత శాశ్వత భూదార్ కేటాయిస్తారు. గతంలో ఉన్న చట్టాల అమలులో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కొత్త చట్టం విషయంలో జాగ్రత్తలు తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ వేదికగా చెప్పారు. 2020లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్ట ప్రకారం చాలా ఇబ్బందులు ఉన్నాయి. అప్పీల్, రివిజన్ వ్యవస్థలు లేకపోవటంతో భూ యజమానులకు అనేక సమస్యలు ఏర్పడ్డాయి. కలెక్టర్లకు ఎక్కువ అధికారాలు ఉండటంతో క్షేత్రస్థాయిలోని అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉండేది. అయితే కొత్త చట్టంలో మూడంచెల అప్పిలేట్ అథారిటీలను నియమించనున్నారు. తహసీల్దారు, ఆర్డీవోల మ్యుటేషన్లపై అభ్యంతరాలను స్వీకరించే అవకాశం ఉంది. ఆర్వోఆర్ రికార్డుల్లో తప్పులుంటే వాటిపై మొదటి అప్పీలుపై రివిజన్ అధికారాలు కలెక్టర్ లేదా అదనపు కలెక్టర్‌కు ఇవ్వనున్నారు, ఇక రెండో అప్పీలుపై సీసీఎల్ఏకు, మూడో అప్పీలుపై ప్రభుత్వానికి చేసుకునే వీలు ఉంటుంది. కొత్త చట్టం ద్వారా పహాణీలను కూడా అప్డేట్ చేస్తారు. ఈ ముసాయిదా బిల్లుపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తోంది ప్రభుత్వం. ష్ట్రబిబిజూబ://ఇఇశ్రీజీ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని/చివశ్రీఇనీఎవ.టనీ వెబ్ సైట్ ద్వారా అభిప్రాయలను సేకరించనుంది. ఇప్పటికే ముసాయిదా బిల్లును వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు. ఆగస్టు 23వ తేదీ వరకు ప్రభుత్వానికి అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉంటుంది. సలహాలు, సూచనలను తీనీతీ2024-తీవలఏబివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని కు ఈ మెయిల్ ద్వారా కూడా పంపే అవకాశం ఉంది. ఇలా కాకుండా ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి స్టేషన్‌రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, అబిడ్స్, హైదరాబాద్ 500001కు పోస్టు ద్వారా పంపే ఛాన్స్ ఉంది. అభ్యంతరాల స్వీకరణ తర్వాత పూర్తిస్థాయిలో చర్చించి కొత్త చట్టం తీసుకురానున్నారు.

# వక్ఫ్ చట్టంలో మార్పులు

న్యూఢిల్లీ: త్వరలో వక్ఫ్ చట్టంలో మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బోర్డు అధికారాలను తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ఈ బిల్లు ప్రకారం ఏదైనా ఆస్తిని వక్ఫ్ బోర్డు స్వంత ఆస్తిగా పిలవడానికి తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. వక్ఫ్ చట్టానికి దాదాపు 40 సవరణలు బిల్లులో ప్రతిపాదించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో వక్ఫ్ చట్టంలో అనేక భారీ మార్పులు చేయనుంది. ప్రభుత్వం వచ్చే వారం పార్లమెంటులో దీని కోసం బిల్లును తీసుకురావచ్చు. అందులో అనేక సవరణలు చేయవచ్చు అని జాతీయ మీడియా కథనలు ప్రచురించాయి. దీని ప్రకారం వక్ఫ్ బోర్డు అధికారాలను తగ్గించవచ్చు. ఈ బిల్లు ప్రకారం ఏదైనా ఆస్తిని స్వంత ఆస్తిగా పిలవడానికి దాని 'నియంత్రిత' అధికారాలను తగ్గించవచ్చు, మహిళల ప్రాతినిధ్యాన్ని కూడా నిర్ధారించవచ్చు. ఈ బిల్లులో వక్ఫ్ చట్టానికి దాదాపు 40 సవరణలు ప్రతిపాదించే అవకాశం ఉందని ఏజెన్సీ వర్గాలు తెలిపాయి. ఈ బిల్లుకు శుక్రవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సంబంధిత వర్గాల నుంచి సమాచారం. ఈ బిల్లు చట్టంలోని కొన్ని సెక్షన్లను రద్దు చేయాలని ప్రతిపాదించింది. దీని ప్రధాన లక్ష్యం వక్ఫ్ బోర్డుల వద్ద ఉన్న ఏకపక్ష అధికారాలను తగ్గించడం. ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం బోర్డు అధికారాలను చాలా వరకు తగ్గించాలనుకుంటోంది. బోర్డు అంతటా మరింత పారదర్శక ప్రక్రియను నిర్ధారించడానికి బిల్లు తప్పనిసరి అని కొంతమంది అంటున్నారు. మహిళలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు వక్ఫ్ బోర్డుల నిర్మాణం, పనితీరులో మార్పులు చేసేందుకు సెక్షన్ 9, సెక్షన్ 14లను సవరించవచ్చు. వివాదాలను పరిష్కరించడానికి, వక్ఫ్ బోర్డులు క్లెయిమ్ చేసిన ఆస్తులపై క్లారిటీ వచ్చేందుకు ఈ సవరణ ఉపయోగపడుతుందని కొందరు అంటున్నారు. వక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణలో మేజిస్ట్రేట్‌లు పాల్గొనవచ్చు. ప్రస్తుత చట్టాలను మార్చాలనే డిమాండ్ ముస్లిం మేధావులు, మహిళలు, షియాలు, బోహ్రాస్ వంటి వివిధ వర్గాల నుండి వచ్చిందని కొందరు చెప్పే మాట. దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుల కింద సుమారు 8 లక్షల 70 వేల ఆస్తులు ఉండగా, ఈ ఆస్తుల కింద మొత్తం భూమి దాదాపు 9 లక్షల 40 వేల ఎకరాలు ఉంది. వక్ఫ్ చట్టం 1995లో రూపొందించారు. వక్ఫ్ బోర్డు.. విరాళంగా వచ్చిన, అంతేగాకుండా నోటిఫై చేసిన ఆస్తులను నియంత్రిస్తుంది. వక్ఫ్ బోర్డు కొన్నిసార్లు వాదనలు చేసిన తర్వాత వివాదాలు అయ్యాయి. ఉదాహరణకు సెప్టెంబరు 2022లో తమిళనాడు వక్ఫ్ బోర్డు మొత్తం తిరుచెందురై గ్రామం యాజమాన్యాన్ని క్లెయిమ్ చేసింది. అయితే ఇక్కడ చాలా మంది హిందూ జనాభా శతాబ్దాలుగా నివసిస్తున్నారు.

# భగ్గుమంటున్న బంగ్లా....

ఢాకా: బంగ్లాదేశ్ భగ్గుమంటోంది. రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమాలతో బంగ్లాదేశ్ అట్టుడుకుతోంది. బంగ్లాదేశ్ బోర్డర్ గార్డ్ సిబ్బంది, అధికార పార్టీ మద్దతు దారులకు, ఆందోళనకారుల మధ్యన జరుగుతున్న ఘర్షణలతో బంగ్లాదేశ్ రణరంగాన్ని తలపిస్తోంది. తాజాగా చెలరేగిన హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకూ 91 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. మరణించిన వారిలో పోలీసులు కూడా ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. సిరాజ్‌గంజ్‌లో ఓ పోలీస్ స్టేషన్ మీద దాడి జరగ్గా.. ఈ ఘటనలో 13 మంది పోలీసులు చనిపోయారు. మరోవైపు హింసాత్మక ఘటనల్లో అనేక మంది గాయపడ్డారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. నిరసనకారులు పలుచోట్ల వాహనాలను తగలబెట్టారు. ముఖ్యంగా రాజధాని ఢాకా ప్రాంతం అల్లర్లతో అట్టుడుకుతోంది. పలుచోట్ల అధికార పార్టీ కార్యకర్తలు, విద్యార్థి సంఘాల మధ్యన గొడవలు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా చేయాలంటూ విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. నిరసనలను అణగదొక్కేందుకు పోలీసులు టియర్ గ్యాస్, స్టన్ గ్రెనేడ్లను కూడా ప్రయోగించాల్సి వస్తోందంటే బంగ్లాదేశ్‌లో పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఘర్షణల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూ విధించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గత నెలలో నిరసనలు మొదలుకాగా.. దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూను విధించడం ఇదే తొలిసారి. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాపైనా ఆంక్షలు విధించారు. 4 జీ సేవలను నిలిపేశారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో కేంద్రం కూడా అప్రమత్తమైంది. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయ విద్యార్థులు, పౌరులు తమను సంప్రదించాలని అక్కడ ఉన్న భారత రాయబార కార్యాలయం సూచించింది. ఫోన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచింది. విద్యార్థులు, భారత పౌరులు అందరూ తమతో టచ్‌లో ఉండాలని భారత అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ఈ ఏడాది జనవరిలో బంగ్లాదేశ్‌లో నాలుగోసారి అధికారంలోకి వచ్చిన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు ఈ నిరసనలు తలనొప్పిగా మారాయి. నిరసనకారులు హసీనా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం చర్చల కోసం ఆహ్వానించినప్పటికీ వారు అంగీకరించడం లేదు. ఇక ఆందోళన చేస్తున్న వారు విద్యార్థులు కాదని.. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. అలాంటి వారిని అణిచి వేయాలంటూ పిలుపునిచ్చారు

# సెప్టెంబర్ 4న ఫస్ట్ డిబేట్...

న్యూయార్క్, అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికలకు అమెరికన్లు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే బరిలో నిలిచేది ఎవరో తేలిపోయింది. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా మొదట ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ రేసులో నిలిచారు. రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థిత్వం ఖాయమైంది. దీంతో ఇద్దరూ ప్రచారం మొదలు పెట్టారు. ముఖాముఖి డిబేట్లు కూడా నిర్వహించారు. తొలి డిబేట్‌లోనే బైడెన్ తేలిపోయాడు. దీంతో బైడెన్‌ను తప్పించాలన్న డిమాండ్ పెరిగింది. పోటీలో ఉన్న ఇద్దరి పాలనను చూసిన అమెరికన్లు.. వయోభారంతో బైడెన్‌ను,.. గత పాలన తీరుతో ట్రంప్‌పై విముఖత చూపారు. డెమొక్రటిక్ పాలన మెరుగ్గా ఉన్నా.. బైడెన్ తీరుతో అతడిని మార్చాలని కోరారు. ఈ క్రమంలో ఆ పార్టీకి ఆర్థికసాయం చేసే ఫైనాన్షియర్లు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు కూడా బైడెన్ తప్పుకోవడమే మేలని సూచించారు. ఈ క్రమంలో డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు జరిగాయి. పెన్సిల్వేనియాలో ప్రచారా ర్యాలీలో పాల్గొన్న బైడెన్‌పై దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో అతడికి తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటన తర్వాత ట్రంప్‌కు మద్దతు పెరిగిం ది. ఆ తర్వాత కొద్ది రోజులకే బైడెన్ కరోనా బారిన పడ్డారు. దీంతో అతను హోం ఐసోలేషన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తన వారసురాలిగా కమలా హ్యారిస్‌కు మద్దతు తెలిపారు. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి బైడెన్ తప్పుకున్న తర్వాత అద్యక్ష అభ్యర్థి ఎవరవుతారన్న ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. అయితే బైడెన్ మద్దతు ఇచ్చిన కమలా హ్యారిస్‌కే మాజీ అధ్యక్షుడు క్లింటన్, ఒబామా మద్దతు తెలిపారు. తర్వాత పార్టీలోని డెలిగేట్స్ చాలా మంది కమలకు మద్దతు తెలిపారు. దీంతో కమలా హ్యారిస్ అభ్యర్థిత్వం దాదాపు ఖరారైంది. ఈ క్రమంలో కమలా కూడా ఇటీవల తాను అధ్యక్ష బరిలో ఉన్నట్లు ప్రకటించారు. ఈమేరకు పార్టీ పత్రాలపై సంతకాలు చేసినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో ట్రంప్.. కమలా హ్యారిస్‌పై విమర్శలు చేయడం మొదలు పెట్టారు.

కమలాను ఓడిస్తానంటు సవాల్ చేస్తున్నారు. అధికార డెమొ 'క్రటిక్ పార్టీ తరఫున అభ్యర్థిగా కమలా హ్యారిస్ ఖరారు కావడంతో ఆమెతో ముఖాముఖి చర్చకు రిపబ్లికకన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సై అన్నాడు. ఈమేరు ఫాక్స్ న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీకరించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తాజాగా పోస్టు చేశారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. సెప్టెంబర్ 4న ఫాక్స్ న్యూస్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హ్యారిస్‌తో డిబేట్ జరిపేందుకు ట్రంప్ అంగీకరించారు. ఇదే తేదీన జోబైడెన్, ట్రంప్ మధ్య డిబేట్‌కు ఏబీసీ ఛానల్ ప్లాన్ చేసింది. ఇందుకు ఇద్దరూ అంగీకరించారు. కానీ, బైడెన్ తప్పుకోవడంతో డిబేట్ రద్దయింది. ఇక ఫాక్స్ న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో నిర్వహించనుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. పర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటారు అని ట్రంప్ వెల్లడించారు.

# ఉచిత చేప పిల్లల పథకానికి టెండర్లు కాదు

**- మత్స్య సొసైటీల్లో నగదు జమ చేయాలి**

**- టీఎంకేఎంకేఎస్**



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పథకానికి టెండర్లు ఆహ్వానించకుండా మత్స్య సొసైటీలకు నగదు బదిలీ చేయాలని తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోరెంకల నర్సింహ, లెల్లెల బాలకృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం (2024-25) సీజన్‌లో చేప, రొయ్య పిల్లల పంపిణీకి రూ.114 కోట్లు కేటాయించిందని తెలిపారు. గతంలో లాగా ఈసారి టెండర్లు ఆహ్వానించకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొంత మంది చేపల కాంట్రాక్టర్లు దీనిని ఆసరాగా చేసుకుని ప్రభుత్వ సొమ్ముకు గండికొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కొత్తగా రూపొందించిన నిబంధనలు వారి లాభార్జనకు ఆటంకంగా ఉన్నాయనే కారణంతో కాంట్రాక్టర్లు అంతా సిండికేటుగా ఏర్పడ్డారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేప పిల్లల కొనుగోలు కోసం ప్రభుత్వం రెండు దఫాలుగా టెండర్ల ప్రక్రియను ప్రారంభించిందనీ, అధిక లాభాల కోసం ఆ ప్రక్రియలో కాంట్రాక్టులు పాల్గొనడం లేదని విమర్శించారు. గతంలో కాంట్రాక్టర్లు, కొంతమంది అధికారులు కలిసి అవినీతికి పాల్పడ్డారనీ, అటువంటి వారిపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. చేప పిల్లల ఉత్పత్తిపై అధికారులు సరైన దృష్టి సారించకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. చేప పిల్లల పంపిణీలో అవినీతి, అక్రమాలను కట్టడి చేసేందుకు చేప పిల్లలకు బదులుగా మత్స్య సహకార సంఘాల బ్యాంక్ అకౌంట్లలో నగదు జమ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సెప్టెంబర్ చివరినాటికి సమస్యలన్నీ పరిష్కరిస్తాను

**సింగరేణి సీఎంఓఏ సుజాత**

**ఏరియా పరిరక్షణ కమిటీతో సీఎంఓఏ పోయే చర్చలు**

**-ఎమ్మెల్యే సమక్షంలోనే పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్మిక నేతలు**

బెల్లంపల్లి: సెప్టెంబర్ చివరి నాటికి బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి సమస్యలన్ని పరిష్కరిస్తానని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుజాత హామీ ఇచ్చారు. ఈ మేరకు బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిలో స్థానిక శాసనసభ్యులు గడ్డం వినోద్ సమక్షంలో సీఎంఓఏ సుజాతతో బెల్లంపెల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నేతలు చర్చలు జరిపారు. గత రెండు రోజుల క్రితం స్థానిక శాసనసభ్యుడిని ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నేతలు కలిసి సమస్యను విన్నవించడంతో అనంతరం సింగరేణి చైర్మన్ తో మాట్లాడి సమస్యను వివరించడం జరిగింది. దీంతో సింగరేణి చైర్మన్ ఆదేశాలతో సింగరేణి ఏరియా ఆసుపత్రి సందర్శనకు కొత్తగూడెం నుండి సింగరేణి సిఎంఓఏ సుజాత వచ్చారు. ఆస్పత్రి సందర్శన విషయం ముందే తెలియడంతో పెద్ద ఎత్తున సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ ట్రేడ్ యూనియన్ నాయకులు తరలివచ్చారు.. అనంతరం సింగరేణి ఆసుపత్రి సూపరిటెంట్ కార్యాలయంలో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో ప్రధానంగా ఆసుపత్రి ఓపిలు తక్కువ చూపిస్తూ ఆస్పత్రిని ఇక్కడ నుండి ఎత్తివేసే కుట్రలకు సింగరేణి యాజమాన్యం వ్యూహాత్మకంగా ముందుకెళ్తోందని పరిరక్షణ కమిటీ నేతలు సీఎంఓఏకు తెల్చిచెప్పారు. ముఖ్యంగా ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లను, ఇతర సిబ్బందిని త్వరితగతిన నియమించాలని విన్నవించడంతో సాధ్యమైనంత త్వరలోనే నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నేతలతో సి ఎం ఓ ఏ చర్చల సందర్భంగా ఇతర సింగరేణి అధికారులు కలుగజేసుకోవడంతో పరిరక్షణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కలగజేసుకున్న సీఎంఓఏ అందరికీ సర్ది చెప్పారు. మొత్తం మీద చర్చలు ప్రశాంత వాతావరణంలో సక్సెస్ అయ్యాయని ఏరియా ఆస్పత్రి పరిరక్షణ కమిటీ నేతలు చెప్పారు. అనంతరం పరిరక్షణ కమిటీ నాయకులు సీఎంఓఏ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకులు ఏఐటీయూసీ నుండి చిప్ప నరసయ్య, దాగం మల్లేష్, రత్నం ఐలయ్య, ఐఎన్టీయూసీ నుండి సిద్ధంశెట్టి రాజమౌళి, గెల్లి జయరాం యాదవ్, కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, హెచ్ఎంఎస్ నుండి ఎండి ఓజియార్, టి ఎన్ టి యు సి నాయకులు, పరిరక్షణ కమిటీ కన్వీనర్ టీ మణి రామ్ సింగ్, ఇఫ్టు నుండి ఎండి చాంద్ పాషా, ఎస్ మల్లేష్, ఎస్ జి కె ఎస్ నుండి అంబాల మహేందర్, ఏన్నం శంకర్, ఏఐఎఫ్ టియు నుండి ఎం పోచమల్లు, టీయుసిఐ గోగర్ల శంకర్, సిఐటియు నుండి వెంకటస్వామి, రమణ, టి ఎస్ యు ఎస్ నుండి టీ జైపాల్ సింగ్ లు చర్చల్లో పాల్గొన్నారు.

# భారీగా పట్టుబడుతున్న గంజాయి....

హైదరాబాద్: హైదరాబాద్ లో భారీ స్థాయిలో గంజాయి పట్టుబడింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టీమ్) పోలీసులు ఈ గంజాయిని గుర్తించారు. దాదాపు 800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఎస్వోటీ, శంషాబాద్ పోలీసులు కలిసి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.2.94 కోట్ల విలువ ఉంటుందని పోలీసులు చెప్పారు. 800 కేజీల గంజాయి కంటెయినర్ లో ఓ వాహనం ఒడిశా నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా వెళ్తున్నట్లుగా విచారణలో పోలీసులు గుర్తించారు. ఈ స్థాయిలో గంజాయి తరలిస్తూ పట్టుబడటం ఇదే తొలిసారని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. డీసీఎం డ్రైవర్ లు సంజీవ్ విఠల్ రెడ్డి, హోల్లప్ప, సప్లయర్ సునీల్ ఖోస్లా, జాగ సునాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దందాకు మూలకారకులైన వారి గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. అరకుకు చెందిన వ్యక్తి గంజాయి సరఫరాదారుగా ఉన్నాడని, అతని పేరు రాము అని తెలిపారు. అతను ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు. ఇతను చాలా పెద్ద మొత్తంలో గంజాయిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తుంటాడని పోలీసులు చెప్పారు. కమీషన్ ఏజెంట్ కం ట్రాన్స్‌పోర్టర్ గా ఒడిశాకి చెందిన సోమ్ నాథ్ ఖారా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రాము అనే వ్యక్తి గతంలో గంజాయి రవాణా చేస్తూ అరెస్ట్ అయ్యాడు. మెయిన్ పెడ్లర్ కం రిసీవర్ సురేష్ మారుతి పాటిల్ కూడా పరారీలో ఉన్నాడు. "ఇలా గంజాయి ట్రాన్స్‌పోర్ట్ చేసినందుకు ప్రతిసారి రూ.2 లక్షలు రూపాయలు తీసుకుంటారు. నిందితులు అంతా కలిసి ఎంతకాలంగా గంజాయి సప్లై చేస్తున్నారో విచారిస్తున్నాం. ప్రధాన నిందితుడు రాముతో పాటు సురేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీస్ నిఘా తప్పించుకోవడానికి కంటైనర్ ముందు నిందితులు కార్ లో ఎస్కార్ట్ గా వచ్చారు. కంటైనర్ కు రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండి ఎక్కడైనా పోలీసుల తనిఖీలు ఉంటే అప్రమత్తం చేస్తారు. పోలీసుల నిఘానుండే తప్పించుకోవడానికి టోల్గేట్ వద్దకు కంటైనర్ రాంగానే వాహనం నంబర్ ప్లేట్ మారుస్తారు. నిందితులపై అనుమానంతో 15 నుండి 25 రోజులు వరకు ఈ కేసు పై వర్కౌట్ చేసాం.

నిందితులు ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి పటాన్చెరువు వద్ద మరొక వెహికల్ లో గంజాయిని మారుస్తారు. మార్చిన ఆ వెహికల్ లో గంజాయిని మహారాష్ట్రకు తీసుకువెళ్తారు. విట్టల్ రెడ్డి పరవాడ సెజ్ లో సాల్వెంట్ డ్రమ్ములను కంటైనర్ లోడ్ చేసుకున్నాడు. కంటైనర్ ముందు భాగంలో సాల్వెంట్ డ్రమ్స్ పెట్టి వెనకాల భాగంలో గంజాయి ఉంచారు. కెమికల్స్ డ్రమ్ములను కూడా జీఎస్టీ వేబిలు లేకుండా తరలిస్తున్నారు. ఆ కెమికల్ సాల్వెంట్స్ ఏంటి అన్న అంశంపై కూడా విచారణ చేస్తాం. మొత్తం ఏడుగురు నిందితులు గంజాయి సప్లై లో భాగంగా ఉన్నారు..ఇందులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసాం. మిగతా ముగ్గురు నిందితులను పరారీలో ఉన్నారు..వారిని వీలైనంత త్వరగా పట్టుకుంటాం" అని పోలీసులు అన్నారు.

# గీత దాటుతున్న నేతలు...

## భాషపై చర్చోపచర్చలు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో దానం నాగేందర్, కౌశిక్ రెడ్డి వంటి ఎమ్మెల్యేలు మాట్లాడిన బాషను విన్న ప్రజలు అవాక్కయ్యారు. మొదటి వారం రోజుల పాటు సజావుగా సాగిన సమావేశాలు చివరికి వచ్చేసరికి దారి తప్పినట్లుగా మారాయి. చివరి రోజు దానం నాగేందర్ అత్యంత ఘోరంగా మాట్లాడారు. పైగా అవి వాడుక పదాలేనని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఉపసంహరించుకున్నప్పటికీ.. అవి ప్రజల్లోకి వెళ్లిపోయాయి. చర్చనీయాంశమయ్యాయి. ఎందుకంటే ఏపీలో ఐదేళ్ల పాటు ఇదే భాష విచ్చలవిడిగా వినిపించింది. అలాంటి నేతలకు.. ఆ భాషను ప్రోత్సహించిన పార్టీకి అక్కడి ప్రజలు గట్టి షాక్ ఇచ్చారు. తేరుకోకుండా దెబ్బకొట్టారు. కానీ ఈ గుణపాఠాన్ని నేర్చుకోవడంలో తెలంగాణ నేతలు విఫలమయ్యారు. తెలంగాణ అసెంబ్లీలో దానం నాగేందర్ బీఆర్ఎస్ సభ్యులపై చేసిన వ్యాఖ్యలు బెదిరింపులు ఏపీలో కొంత మంది వైసీపీ నేతల్ని గుర్తుకు తెచ్చాయి. వైసీపీ హయాంలో ఏపీ అసెంబ్లీలో మాత్రమే చూసిన లాంగ్వేజ్ ను ఆయన తెలంగాణ అసెంబ్లీకి తీసుకు వచ్చారన్న విమర్శలు వచ్చాయి. తాను అన్నీ సాధారణ వాడుక భాషనే వాడానని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. దానం నాగేందర్ అధికారికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే. ఆ పార్టీ బీఫాం ఇస్తే గెలిచారు. ఇది రెండో సారి. ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరక ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత బీఆర్ఎస్ ఆయనకు రెండు సార్లు టిక్కెట్ ఇచ్చింది. ఇప్పుడు కూడా ఆయన అఫీషియల్ గా బీఆర్ఎస్ ఎమ్మెల్యే. కానీ ఆ పార్టీ నేతలపైనే బూతులు అందుకున్నారు. గెలిచిన పార్టీని అసెంబ్లీలో అలా తిట్టడం.. సభ్యుల్ని బెదిరించడం ఆయనను పార్టీలో చేర్చుకున్న పార్టీ నేతలకు కూడా ఇబ్బందికరంగానే మారింది. కాంగ్రెస్ లోనే కాదు.. బీఆర్ఎస్ లోనూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారం వివాదాస్పదంగా ఉంది. ఆయన మహిళా నేతలపై తరచూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. సాక్షాత్తూ అసెంబ్లీలోనే సీతక్కపై అనుచితంగా మాట్లాడినట్లుగా విమర్శలు ఎదుర్కొన్నారు. అంతకు ముందు గవర్నర్ గా ఉన్న తమిళిశై సౌందరరాజన్‌పై అత్యంత అసభ్యకరంగా ఆయన చేసిన వ్యాఖ్యలు జాతీయ మీడియాలో కూడా వైరల్ అయ్యాయి. దూకుడుగా ఉండే కౌశిక్ రెడ్డి.. ప్రత్యర్థులపై రాజకీయ విమర్శలు చేయడంలో గీత దాటుతున్నారు. ఇది తరచూ విమర్శల పాలవుతోంది. ఏపీలో ఐదేళ్ల కాలంలో రాజకీయ భాష ఎంత దిగజారిపోవాలో అంత దిగజారి పోయింది. అసెంబ్లీలోనే కాదు.. బయట కూడా అత్యంత ఘోరంగా తిట్టుకున్నారు. మహిళా నేత రోజా కూడా తీసిపోలేదు. ఇలా వారి భాష వినీ వినీ చిరాకు పడిన ప్రజలు ఆ బూతు నెతలు ఎవర్నీ మరో సారి అసెంబ్లీకి పంపించలేదు. అత్యంత ఘోరంగా ఓడించారు. బూతునేతలందరికీ పోలింగ్ బూతుల్లోనే సమాధానం చెప్పారు. ఎన్నికల ఫలితాల తర్వాత వారెవరూ బహిరంగంగా కనిపించడం లేదు. అంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారి నిర్వాకం కారణంగా వారి పార్టీ కూడా ఘోరంగా ఓడిపోయింది. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. అహంకారం చూపించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ప్రజలు సహించరు. తమదైన రోజున ఓటుతో బుద్ది చెబుతారు. తాము గొప్పగా బటన్లు నొక్కి డబ్బులిచ్చామని.. ?ందుకే తమ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడతామని అనుకుంటే.. ఏపీలో ఎన్నికల ఫలితాల్లాంటివే వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో .. కాస్త ఘాటుగా మాట్లాడినా ప్రజలు అది ఉద్యమ ఆవేశం అనుకున్నారు కానీ.. ఇప్పుడు మాత్రం.. రాజకీయాల్లో ఇష్టం వచ్చిన లాంగ్వేజ్ ను ప్రయోగిస్తే... ప్రజలే ముందుగా శిక్షించడా నికి సిద్ధమవుతారు. చట్టసభల్లోనే కాదు..బయట కూడా.. ప్రజల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత నేతలదే. ఎందుకంటే వారిని ఎన్నుకు న్నది ప్రజలే మరి.

పూర్వపు వైభవం: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు చివరి రెండు రోజుల్లో కొన్ని ఘటనలు మినహా అర్థవంతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా ప్రజా సంబంధిత అంశాలపై ఎక్కువగా చర్చలు జరిగాయి. అధికార, ప్రతిపక్ష నేతలు హోరాహోరీగా తలపడ్డాయి. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఒక్క బడ్జెట్ ప్రసంగం రోజున మాత్రమే సభకు వచ్చారు. ఆయనకు సభకు రాకపోవడంతో కాంగ్రెస్ పదే పదే కార్నర్ చేసింది. అయితే మీకు మేము సరిపోతామని కేటీఆర్ కవర్ చేసే ప్రయత్నం చేశారు. ద్రవ్య వినిమయ బిల్లు సమయంలో రాజకీయ అంశాలు చర్చకు రావడం.. పార్టీ ఫిరాయింపుల అంశం తెరపైకి రావడంతో చర్చ దారి తప్పింది. మహిళల్ని రేవంత్ అవమానించారని .. బీఆర్ఎస్ ఆందోళనకు దిగడంతో.. సభలో సస్పెన్షన్లు, వాకౌట్లు లేవనుకుంటున్న సమయంలో వాటికి చోటిచ్చినట్లయింది. సస్పెన్షన్లు లేకపోయినప్పటికీ వాకౌట్లు.. స్పీకర్ చాంబర్ ఎదుట ధర్నాలు చోటు చేసుకున్నాయి. అలాగే చివరి రోజు దానం నాగేందర్ అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడటం కూడా వివాదాస్పమయింది. ఇవి మినహా.. తెలంగాణ అసెంబ్లీ ప్రజాస్వామ్య వాదులకు కొత్త ఆశలు రేపేలా సాగిందని అనుకోవచ్చు. ప్రజాప్రతినిధుల మొదటి విధి.. చట్టాలు చేయడం. చట్టసభలకు హాజరై.. కీలకమైన అంశాలపై చర్చించడం కీలకం. చర్చల్లోనే తప్పు ఒప్పులు బయటపడతాయి. అధికార పక్షాన్ని ఇరుకున పెట్టవచ్చు.కానీ మారుతున్న రాజకీయంలో అసెంబ్లీ ప్రాధాన్యం తగ్గించ డానికి అధికారంలో ఉన్న పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. కానీ ఇప్పుడు తెలంగాణ అసెంబ్లీ మళ్లీ పూర్వ వైభవం వస్తుందన్న ఆశలు రేపుతోంది.

# చినుకు పడితే చిత్తడే

నిర్మల్: నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రం పేరుకే నియోజకవర్గనీ కానీ ఎలాంటి అభివృద్ధి లేదు అని చెప్పాలి చిన్నపాటి వర్షానికి రోడ్లు జలమయం అవుతున్నాయి సరైన రోడ్లు,డ్రైనేజీ లేక వర్షపు నీరు రోడ్ల పై నిలిచిపోతున్నాయి గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు నిజామా బాద్ భైంసా బస్సులో కానీ సొంత వాహనాలు వెళ్లే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది ముధోల్ లోని బస్టాండ్ నుండి గాంధీ చౌక్ వరకు అలాగే శివాజీ చౌక్ నుండి హెచ్పి పెట్రోల్ బంక్ వరకు రోడ్లన్నీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు ఇప్పటికైన అధికారులు నాయకులు స్పందించి సరైన రోడ్లు డ్రైనేజీలను నిర్మించాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

# చెరువులో మునిగి పశువుల కాపరి మృతి

ఖమ్మం: ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో గ్రామ నల్లచెరువులో ప్రమాదవశాత్తు పడి పశువుల కాపరి మృతి చెందాడు. పశువులు మేపేందుకు చెరువు వైపు వెళ్లిన విజయ్(36) అనే పశువుల కాపరి పశువులు చెరువులోకి దిగటంతో వాటిని ఒడ్డుకు చేర్చే ప్రయత్నంలో నీళ్లలో దిగాడు. ఇటీవల కొందరు చెరువు లో మట్టి తవ్వకాల కోసం చెరువులో భారీ గుంటలు చేసారు. ఆ గుంటలో పడిన విజయ్ ఈత రాకపోవడంతో మృతి చెందాడు. చెరువులోకి వెళ్లి రాకపోవడంతో గమనించిన స్థానికులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్లతో గాలింపు జరిపారు. మృతదేహం లభ్యం కావడంతో పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# క్షుద్ర పూజల కలకలం

ఖమ్మం: ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో ఆదివారం అమావాస్య వచ్చిందంటే క్షుద్ర పూజలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవలసిన పరిస్థితి ఏర్పడింది. నిన్న ఆదివారం, అమావాస్య కావడంతో నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో క్షుద్ర పూజలు జరిగాయి. సత్తుపల్లి మండలం తుంబూరు, భీమవరం రోడ్ లో క్షుద్ర పూజలు చేసిన ఘటన స్థానిక ప్రజలతోపాటు, ఉదయాన్నే పంట పొలాలకు వెళ్లే రైతులను సైతం కలవరపెడుతుంది. ఈ ప్రాంతంలో నిత్యం క్షుద్ర పూజలు చేస్తూ ఆ ప్రాంతమంతా భయానక వాతావరణంతో మంత్రగాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.దీంతో స్థానికులు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేసి వారిని పట్టుకుని చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నారు. ఇది ఒక్క తుమ్మూరు ప్రాంతంలోనే కాదు నియోజకవర్గంలో చాలా ప్రాంతాల్లో ఇలాంటి క్షుద్ర పూజలు కారణంగా స్థానికంగా ఉన్న ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రజల్లో మూఢనమ్మకాలు పోగొట్టి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కళాజాతాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలంటూ స్థానికులు కోరుతున్నారు.

# గోదావరి గలగల... మానేరు వెలవెల....!

కరీంనగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రధాన నీటి వనరు మానేరు. మానేరు పై నిర్మించిన ఎగువ మానేర్, మధ్య మానేర్, లోయర్ మానేర్ డ్యామ్ ల్లో నీళ్లు ఉంటే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే కాదు పొరుగున ఉన్న వరంగల్, ఖమ్మం, సిద్దిపేట జిల్లాల్లో నీటి కష్టాలు తీరుతాయి. కానీ ప్రస్తుతం మానేర్ డ్యాముల్లో నీళ్లు లేని, ఆశించిన స్థాయిలో వర్షాలు లేక వరదరాని పరిస్థితి కనిపిస్తోంది. వర్షాకాలం ఆరంభం నుంచి అంటే జూన్ 1 నుంచి ఇప్పటి వరకు వర్షాల ఆధారంగా లోయర్ మానేర్ డ్యామ్ కు అర టీఎంసీ నీళ్లు రాగ, మిడ్ మానేర్ కు ఒక టీఎంసీ నీరు వచ్చి చేరింది.ఇక అప్పర్ మానేర్ నర్మాల ప్రాజెక్టు కు మాత్రం వెయ్యి క్యూసెక్కుల నీరు కూడా రాని పరిస్థితి. దీంతో మానేర్ డ్యాములు వెలవెలబోగా, దిగువన ఉన్నటువంటి గోదావరిలో మాత్రం వరద ఉధృతి కొనసాగుతుంది.ఇటీవల ఎగువన మహారాష్ట్ర ఆదిలాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో గోదావరి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో 20.175 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యంగల ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళను సంతరించుకుంది. ప్రస్తుతం 15 టిఎంసీల నీళ్ళు ఉన్నాయి. ఇప్పటికే 9టిఎంసీల నీటిని మిడ్ మానేర్ కు ఎత్తిపోతల ద్వారా తరలించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు దిగువన కాళేశ్వరం ప్రాజెక్టులలో భాగంగా గోదావరిపై నిర్మించిన సుందిళ్ళ వద్ద పార్వతి బ్యారేజ్, అన్నారం వద్ద సరస్వతి బ్యారేజ్ కి స్వల్పంగా వరద ఉండగా మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజ్ కి భారీగా వరద కొనసాగుతుంది. త్రివేణి సంగమం కాళేశ్వరం దిగున మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ ఉండడంతో గోదావరి తో పాటు ప్రాణహిత నది నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ అన్ని గేట్లు ఎత్తి రోజుకు ఎనిమిది లక్షలకు పైగా క్యూసెక్కుల నీటిని దిగువకు వృధాగా వదలతున్నారు.శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కు పైనుంచి రోజుకు ఒక టీఎంసీ నీరు వచ్చి చేరుతుంది. దీంతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రోజుకు ఒక టీఎంసీ నీటిని కాళేశ్వరం ప్రాజెక్టులోని నంది పంప్ హౌస్, గాయత్రి పంప్ హౌస్ ద్వారా మిడ్ మానేర్ కు నీటిని లిఫ్ట్ చేస్తున్నారు. శ్రీపాదఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రోజుకు ఒక టీఎంసీ చొప్పున నీటిని లిఫ్ట్ చేస్తుండడంతో మిడ్ మానేర్ రిజర్వాయర్ జళకళను సంతరించుకుంది. 27.5 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల మిడ్ మానేర్ లో ప్రస్తుతం 15 టీఎంసీలకు నీరు చేరింది.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నంది పంప్ హౌస్ ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని నాలుగు పంపుల ద్వారా ఎగువన ఉన్న గాయత్రి పంప్ హౌస్ కు తరలిస్తున్నారు. గాయిత్రి పంప్ హౌస్ లోని నాలుగు పంపుల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేసి ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా మిడ్ మానేర్ కు తరలిస్తున్నారు. పది రోజుల నుంచి రోజుకు ఒక టీఎంసీ చొప్పున ఇప్పటివరకు మిడ్ మానేర్ కు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి 10 టీఎంసీల నీటిని తరలించారుమరో ఐదు టీఎంసీల నీరు తరలించిన తర్వాత మిడ్ మానేర్ లో 20 టీఎంసీలకు నీరు చేరుకోగానే ఎడారిని తలపిస్తున్న ఎల్ఎండి కి మిడ్ మానేర్ నుంచి 10 టిఎంసీల నీటిని తరలించాలని నిర్ణయించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటితో మిడ్ మానేర్, లోయర్ మానేర్ డ్యాంలను పూర్తిస్థాయిలో నింపి ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, సిద్దిపేట జిల్లాల నీటి కష్టాలను తీర్చే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది.సమీపంలోని లోయర్ మానేర్ డ్యామ్ ఎడారిని తలపిస్తుంది. 24 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల ఎల్ఎండి లో ప్రస్తుతం 5.36 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఎగువన మోయతుమ్మెద వాగు నుంచి 206 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అదే స్థాయిలో మంచినీటి కోసం 206 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నారు.వర్షాకాలం ఆరంభం నుంచి ఇప్పటివరకు గడిచిన రెండు మాసాల్లో ఎల్ఎండికి వర్షాల ఆదారంగా అర టీఎంసీ నీళ్ళు కూడా రాని పరిస్థితి ఉంది. ప్రస్తుతం డ్యామ్ లో ఉన్న నీళ్లు కరీంనగర్ సిద్దిపేట జిల్లాలతో పాటు మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు త్రాగునీటి అవసరాలకు కూడా సరిపోదు. ఇలాంటి పరిస్థితిలో ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేర్ కు తరలిస్తున్న నీటిని ఎల్ఎండికి విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోస్తుండడంతో మిడ్ మానేర్ కు జలకళ సంతరించుకుంది. మిడ్ మానేర్ రిజర్వాయర్ లో సగానికి పైగా నీళ్లు చేరుకోవడంతో నాలుగైదు రోజుల్లో మిడ్ మానేర్ గేట్లు ఎత్తి ఎల్లుండికి పది టీఎంసీల నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా అటు ప్రభుత్వం, ఇటు ఇరిగేషన్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.గడిచిన పదేళ్లలో ఎప్పుడు లేనంతగా మానేర్ డ్యామ్ లు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోతల పథకం పై ఆధారపడి మానేర్ డ్యామ్ లు పని చేసే పరిస్థితి నెలకొంది.

# చేయని నేరానికి జైలు..జైలులోనే జీవితం చాలించిన నిర్దోషి

సిద్దిపేట: పోలీసుల తప్పిదంతో చేయని నేరానికి శిక్ష అనుభవించి జైల్లోనే చనిపోయిన వ్యక్తి ఉదంతం ఇది. సదరు వ్యక్తి మృతి చెందిన ఆరేళ్ళ తర్వాత నిర్దోషిగా హైకోర్టుప్రకటించింది. కోర్టులో కేసు వాదించిన న్యాయవాదులకు కూడా చనిపోయిన విషయం తెలవకపోవడం గమనార్హం. 2013 ఫిబ్రవరి 1న దుబ్బాక (మం) పెద్దగుండవెళ్లిలో సీతాఫలం చెట్టుకు ఎల్లవ్వ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె కుమారుడు పోషయ్యనే పోషించలేక చెట్టుకు ఉరి వేసి చంపాడని బంధువులు ఆరోపించారు. పోలీపులు పోషయ్య పై కేసునమోదు చేసారు. 2015 జనవరి 12న సిద్దిపేట ఆరో అదనపు సెషన్స్ కోర్టు పోషయ్యకి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2015లో తీర్పుని సవాల్ చేస్తూ హైకోర్టుని పోషయ్య ఆశ్రయించాడు. పెరోల్ కి దరఖాస్తు చేసుకున్న పోషయ్యకి 2018 ఆగస్టు 15న పెరోల్ ఇచ్చిందికోర్టు. 2018 ఆగస్టు 15న పోషయ్య జైలు నుంచి విడుదల అవ్వాల్సి ఉండగా ఒక్కరోజు ముందు అనారోగ్యంతో చర్లపల్లి జైల్లో పోషయ్య మృతి చెందాడు. చివరకు హైకోర్టు 2024 జులై 25న పోషయ్యని నిర్దోషిగా తెలుస్తూ విడుదలకు ఆదేశించింది.

# స్థానికతపై ప్రతిపాదనలు...

హైదరాబాద్: జీవో 317 పై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ వరుస సమావేశాలను నిర్వహిస్తోంది. శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన సమావేశం అయింది. కమిటీ సభ్యుడిగా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు ఇందులో పాల్గొన్నారు. 317 జీవో పై స్థానికతకు సంబంధించి రెండు రకాల ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖ క్యాబినెట్ సబ్ కమిటీ ముందు ప్రతిపాదించింది. అయితే సాధారణ పరిపాలన శాఖ ప్రతిపాదించిన అంశాలపై ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తో సంప్రదించాలని సూచించింది. ఆ తర్వాత తుది నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని ఆదేశించింది.అదేవిధంగా జీవో 46 కు సంబంధించిన అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం న్యాయ నిపుణులతో చర్చించింది. సాధ్యమైనంత త్వరగా జీవో 317 సమస్యలను పరిష్కారించాలనే ఉద్దేశ్యంతో సబ్ కమిటీ పని చేస్తోంది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా, శివశంకర్ (రిటైర్డ్ ఐఏయస్ ), బుసాని వెంకటేశ్వరరావు (రిటైర్డ్ ఐఏఎస్) క్యాబినెట్ సబ్ కమిటీ కన్సల్టెంట్, జాయింట్ సెక్రెటరీ సర్వీసెస్, జి సునీత దేవి, సహాయ కార్యదర్శి మల్లికార్జున్, ఇతర అధికారులు పాల్గొన్నారు.గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం 317 జీవోను తీసుకొచ్చింది. రాష్ట్రంలో కొత్త జోన్ల వ్యవస్థ అమలులోకి రావటంతో.. కొత్త జిల్లాలకు, కొత్త జోన్లకు, మల్టీ జోన్లకు.. ఉద్యోగాలను, ఉద్యోగులను సర్దుబాటు చేసే ప్రక్రియను నాటి ప్రభుత్వం ప్రారంభించింది. 2021 డిసెంబర్ 6వ తేదీన ఈ జీఓను జారీ చేసింది. పాత జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలోని ఉద్యోగులు.. ఆ పాత జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్ల పరిధిలోని కొత్త జిల్లాలు, కొత్త జోన్లు, కొత్త మల్టీ జోన్లలో తాము కోరుకున్న చోటుకు వెళ్లటానికి ఆప్షన్ ఎంచుకునే అవకాశం కల్పించింది.ఈ ఆప్షన్లకు ఆ కేడర్ పోస్టులో సీనియారిటీని ప్రధాన ప్రాతిపదికగా నిర్ణయించింది. వికలాంగులతో పాచు పలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ప్రత్యేక ప్రాధాన్యత కింద ఆప్షన్లు ఎంచుకునే వెసులుబాటును కల్పించింది. అయితే మల్టీ జోనల్, జోనల్ కేడర్ పోస్టుల్లో కన్నా జిల్లా కేడర్ ఉద్యోగుల సర్దుబాటుపై ముఖ్యంగా ఉపాధ్యాయుల నుంచి తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తమమయ్యాయి. జీఓ 317ను వ్యతిరేకిస్తూ డిసెంబర్ చివరి నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు.ఉద్యోగుల స్థానికతను 317 జీఓ పరిగణనలోకి తీసుకోవటం లేదని ప్రధానంగా ఉద్యోగస్తులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా పని చేయాల్సిన తమను వేరే జిల్లాలకు బదిలీ చేస్తున్నారని చెబుతున్నారు. కేవలం ఉపాధ్యాయులు మాత్రమే కాదు.. చాలా శాఖల్లోని ఉద్యోగస్తులు అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారుఈ సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గం ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధ్యక్షతన సబ్ కమిటీ ఏర్పాటు కాగా? జీవో 317 సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తోంది. వారంలో ఒక్కసారైనా సమావేశం అవుతూ? త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని భావిస్తోంది

# చనిపోయిన బాలికకు ఇంకా వైద్యం అందించాలని వైద్యులు

ఖమ్మం: ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో ఠాగూర్ సినిమాను తలపించే విధంగా వైద్యం చేసిన ఓ ప్రైవేట్ ఆసుపత్రి బాలిక మరణించినా కూడా మెరుగైన వైద్యం కావాలంటూ అంబులెన్స్ ఎక్కించడంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని విజేత హాస్పిటల్ వారిపై బంధువులు ఆందోళనకు దిగారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామానికి చెందిన చెందిన ఎస్.డి ఉస్మాన్ పాషా, షబిహా దంపతుల కుమార్తె సనా తబుసుమ్ (15). ఈమె భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి హైస్కూలులో 10వ తరగతి చదువుతుంది. 2 రోజుల క్రితం విరోచనాలతో నీరస పడితే తల్లిదండ్రులు సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుడు వద్ద చికిత్స చేయించగా పరిస్థితి విషమించడంతో శనివారం రాత్రి పట్టణంలోని విజేత ఆసుపత్రికి తీసుకు వచ్చి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్లేట్ లెట్స్ 40వేల నుంచి 14వేలకు పడిపోయి బాలిక మృతి చెందింది. కానీ వైద్యులు మాత్రం బాలిక పరిస్థితి విషమంగా ఉంది మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించాలని సూచించి అంబులెన్స్ లో తరలించే ప్రయత్నం చేశారు. అప్పటికే బాలిక మృతి చెందినట్లు గమనించిన బందువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేశారు. సత్తుపల్లి పట్టణ సీ.ఐ టీ.కిరణ్ ఆస్పత్రికి చేరుకుని మృతురాలి బంధువులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. మృతి చెందిన విషయాన్ని గోప్యంగా ఉంచి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది మెరుగైన వైద్యం కావాలని అంబులెన్స్ లో తరలించే ప్రయత్నం ఎందుకు చేశారని బంధువులు ప్రశ్నిస్తూ ఆందోళనకు దిగారు.దీంతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. ప్లేట్ లెట్స్ తగ్గిపోవడం, బీపీ డౌన్ అవ్వడం, డెంగ్యూ జ్వరంతో కిడ్నీ, లివర్ ఫెయిల్యూర్ అవ్వడంతో బాలిక మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు అంటున్నారు.

# ఈ సారైనా కల నెరవేరుతుందా....?

## శ్రీశైలం ఎడమగట్టు కాల్వ పై ఆశలు

నల్గొండ: భూగర్భ జలాల్లో అత్యధికంగా ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతంగా నల్గొండ జిల్లా గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. సాగునీటి సమస్య వల్ల భూగర్భ జలాలపై ఆధారపడే ఇక్కడ రైతాంగానికి, అదే మాదిరిగా ఫ్లోరైడ్ నీటితో శరీరాలు అష్టవంకరలు తిరిగిన బాధితులకు సురక్షితమైన ఉపరితల సాగునీటిని అందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులు నిరాశపరుస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు దశాబ్దాల అలు పెరగని పోరాటాల ఫలితంగా శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, నాగార్జున సాగర్, మిర్యాలగూడెం, నల్గొండ, నకిరేకల్ ఆరు నియోజకవర్గాలు అంటే, సగం జిల్లాకు ఈ ప్రాజెక్టు ద్వారా 3 నుంచి 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో మొదలైన శ్రీశైలం సొరంగం ప్రాజెక్టు (ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టు) పనులు గడిచిన దశాబ్ద కాలంగా అడుగు ముందుకు పడలేదు. కృష్ణా నదిలో వరద నీటిని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సొరంగం మార్గంలో జిల్లాకు తరలించే ఈ ప్రాజెక్టు కు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా 2005 లో శంకుస్థాపన చేశారు.ఈ ప్రాజెక్టులో 44 కిలోమీటర్ల నిడివిలో సొరంగం తవ్వాల్సి ఉంటుంది. రూ.1920 కోట్ల అంచనా వ్యయంతో మొదలైన ఈ ప్రాజెక్టు తాజా అంచనా రూ.3152 కోట్లకు చేరింది. పనుల పూర్తికి రూ.4468 కోట్లు అవసరమని ఇరిగేషన్ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. కాగా, రాష్ట్ర తాజా బడ్జెట్లో శ్రీశైలం సొరంగం మార్గానికి రూ.800 కోట్లు కేటాయించడంతో పనులు వేగవంతంగా జరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం అవుతోంది.శ్రీశైలం రిజర్వాయర్ వెనుక నుంచి తవ్వే సొరంగం ద్వారా జిల్లాకు నీరివ్వాలి. 44 కిలోమీటర్ల నిడివిలో రెండు సొరంగాలను తవ్వాల్సి ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి వచ్చే టన్నెల్ 1, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మన్నెవారిపల్లి వద్ద పూర్తవుతుంది. దీని నిడివి 43.5 కిలోమీటర్లు. ఇందులో ఇంకా 9 కిలోమీటర్ల సొరంగం పనులు పెండింగులో ఉన్నాయి. నల్గొండ జిల్లా చందంపేట మండలం తేల్దేవర్ పల్లి వద్ద టన్నెల్ 2 ప్రారంభమై నేరెడుగొమ్ము వద్ద పూర్తవుతుంది. ఈ సొరంగం నిడివి 7 కిలోమీటర్లు. మొత్తంగా ఈ ప్రాజెక్టు పరిధిలో మరో 10 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తయితే కానీ నీరందే పరిస్థితి కనిపించడం లేదు. రెండు టన్నెల్స్ పనులు రెండు వైపులా మొదలు పెడితే నెలకు 300 మీటర్ల చొప్పున 33 నెలల పాటు నిరంతరాయంగా పనులు చేస్తేనే పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండుకుండను తలపిస్తోంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి దిగువకు కృష్ణా నదిలోకి అన్ని గేట్లు ఎత్తి దాదాపు 4 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తిగా నిండి ఉండడంతో టన్నెల్ 1 లోకి సీపేజీ నీరు చేరుతుండడంతో వాటిని మూడు దశల్లో 20హెచ్.పి, 30 హెచ్.పి మోటార్లతో తోడి పోస్తున్నారు. దీనికే నెలకు సుమారు రూ.2 కోట్ల విద్యుత్ బిల్లులు అవుతున్నాయని కాంట్రాక్టు సంస్థ వాపోతోంది. దీనివల్ల పనులకూ అంతరాయం జరుగుతోంది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) వస్తున్న మరమ్మతులు, ప్రభుత్వం నుంచి గతంలో పెద్దమొత్తం లో బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం వంటి కారణాలతో పనులుబాగా నెమ్మదించాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించడం, ఈ ఏడాది బడ్జెట్ లో ఆరు ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తామని, వచ్చే ఏడాది మరో 12 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని పేర్కొని ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రాజెక్టుకు రూ.800 కోట్లు కేటాయించడంతో పనుల పూర్తిపై ఆశలు చిగురిస్తున్నాయి.నల్లగొండ జిల్లాలో సుమారు 3.20 లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు సాగునీరు ఇచ్చే శ్రీశైలం సొరంగం పనులు ఇరవై ఏళ్లయినా పూర్తికావడం లేదు. రూ.1925 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన పనులు నేటికి రూ.4658 కోట్ల అంచనా వ్యయానికి చేరింది.

# మండే మార్కెట్లు...

ముంబై: మూడో ప్రపంచ యుద్ధ భయం, ముంచుకొస్తున్న మాంద్యం అంచనాలతో ఇండియన్ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. సోమావరం స్టాక్ మార్కెట్లు ప్రారంభానికి కొన్ని నిమిషాల ముందు నుంచే తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్లు కోల్పోయి 80 వేలకు దిగువన ట్రేడ్ అయ్యాయి. నిఫ్టీ కూడా ఆదే దారిలో కొనసాగింది. దాదాపు ఐదు వందల పాయింట్లు కోల్పోయింది. 25వేల లోపు ట్రేట్ అయింది. సెన్సెక్స్-30 సూచీలో సన్ ఫార్మా, హెచ్‌యూఎల్ షేర్లు మాత్రం లాభాల్లో కొనసాగుతున్నాయి. మిగతావన్నీ అంటే ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ, టాటా మోటార్స్, టాటా స్టీల్, టైటన్, ఎం అండ్ ఎం, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, ఎల్ అండ్ టీ, రిలయన్స్, టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు పతనమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్‌లో కూడా అలజడి రేగింది. ముఖ్యంగా అమెరికా మార్కెట్ పతనం దేశీయ స్టాక్ మార్కెట్‌ను కుదేలు చేసింది. మార్కెట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. శుక్రవారం వాల్ స్ట్రీట్‌లోని ప్రధాన అమెరికన్ సూచీలలో సుమారు రెండున్నర శాతం క్షీణత నమోదైంది. అమెరికా స్టాక్ మార్కెట్ ప్రధాన సూచీ డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 610.71 పాయింట్లు లేదా 1.51 శాతం క్షీణించి 39,737.26 పాయింట్ల వద్ద ముగిసింది. ఎస్అండ్‌పీ 500 1.84 శాతం క్షీణించింది. టెక్ స్టాక్ ఫోకస్డ్ ఇండెక్స్ నాస్‌డాక్ కాంపోజిట్ 2.43 శాతం పడిపోయి 16,776.16 పాయింట్ల వద్ద ముగిసింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంవైపు అడుగులు వేస్తోందన్న ఆందోళన ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్కెట్‌లను కుదిపేసింది. జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా వంటి గ్లోబల్ మార్కెట్లలో ఇదే పరిస్థితి ఉంది. ఆ ప్రభావం భారతీయ మార్కెట్లపై కూడా పడింది. దీంతో ప్రారంభంతోనే స్టాక్ మార్కెట్లు 6 శాతం వరకు పడిపోయాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న యుద్ధం కూడా మార్కెట్లను శాసించాయి. ఇజ్రాయెల్‌పై దాడికి ఇరాన్ కలుదువ్వుతుండగా... కొన్ని దేశాలు చేసిన మధ్యవర్తిత్వం పని చేయలేదు. దీంతో యుద్ధం ఖాయమనే సంకేతాలు బలంగా ఉన్న వేళ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఇండియా నుంచి ఎఫ్‌పీఐ అవుట్‌ఫ్లో కూడా ఎక్కువగా ఉంటుందనే అంచనాలు ఈ భయానికి మరింత ఆజ్యం పోసింది. ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా జులైలో కొనసాగిన మార్కెట్ ఆగస్టు మొదట్లోనే తీవ్ర ఒత్తిడికి గురవుతోంది. గత 12 నెలల నుంచి ఓఎంఎస్ఐ ఇండియా ఇండెక్స్, ఓఎంఎస్ఐ ఇఓ ఇండెక్స్ పెరుగుదలలో చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. ఓఎంఎస్ఐ ఇండియా ఇండెక్స్ 37 శాతం పెరుగుదల నమోదు చేస్తే ఓఎంఎస్ఐ ఇఓ ఇండెక్స్ 4 శాతం మాత్రమే పెరిగింది. ఇది కూడా మార్కెట్ ఆందోళనలకు ఓ కారణంగా చెబుతున్నారు మార్కెట్ విశ్లేషకులు.

మార్కెట్లను కుప్పకూల్చిన ఐదు అంశాలు

ఇలా బలహీన ఆసియా మార్కెట్లు, యుఎస్‌లో మాంద్యం భయాలు, పొలిటికల్ అస్థిరత, దేశీయ మార్కెట్ వాల్యుయేషన్‌పై అనుమానం, ఎఫ్‌పిఐ అవుట్‌ఫ్లో మార్కెట్ ను పూర్తిగా ముంచేసింది.

# 44 ఏళ్ల తర్వాత భారత హాకీ జట్టు చరిత్ర సృష్టించబోతుందా..?



బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో 10 మంది ఆటగాళ్లతో ఆడినప్పటికీ భారత హాకీ జట్టు మంచి ప్రదర్శన కనబర్చింది. పారిస్ ఒలింపిక్స్ సెమీ ఫైనల్‌లో మంగళవారం జర్మనీతో తలపడనుంది. కాగా.. టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక పోరులో భారత జట్టు జర్మనీని ఓడించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. 44 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం సాధించాలని భారత జట్టు చూస్తుంది. భారత్ పతకం సాధించడానికి ఇదొక మంచి అవకాశం. గతంలో టోక్యోలో టీమిండియా స్వర్ణాన్ని తృటిలో కోల్పోయింది. అయితే ఈసారి హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని జట్టు ఛాంపియన్‌గా మారాలని చూస్తుంది. 1980లో మాస్కోలో జరిగిన ఒలింపిక్ లో భారత్ చివరిసారిగా బంగారు పతకం గెలిచింది. ఇప్పుడు పారిస్‌లో 44 ఏళ్ల తర్వాత చరిత్ర సృష్టించే అవకాశం వచ్చింది.

భారత్-జర్మనీ రికార్డు ఎలా ఉంది?

ప్రపంచ ర్యాంకింగ్స్, రికార్డులు ఒకదానికొకటి చూస్తే.. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్‌కి, నాలుగుసార్లు ఒలింపిక్ స్వర్ణ పతక విజేత జర్మనీకి- భారత్‌కు పెద్దగా తేడా లేదు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో జర్మనీ నాలుగో స్థానంలో ఉండగా.. భారత్ ఐదో స్థానంలో ఉంది. క్వార్టర్ ఫైనల్స్‌లో అర్జెంటీనాను ఓడించిన జర్మనీ, టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక పోరులో భారత్‌తో తలపడగా.. ఇందులో భారత్ 5-4తో విజయం సాధించింది. ఒలింపిక్స్‌కు ముందు జర్మనీతో భారత్ ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడి ఆరింటికి ఐదు గెలిచింది. ఈ ఏడాది జూన్‌లో జరిగిన ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ లండన్ లెగ్‌లో భారత్ 3-0తో జర్మనీని ఓడించింది. జర్మనీపై భారత్ మెరుగైన రికార్డును కలిగి ఉంది. 18 మ్యాచ్‌లలో ఎనిమిది విజయాలు సాధించింది.

# పారిస్ ఒలింపిక్స్.. ఫైనల్‌కు దూసుకెళ్లిన నీరజ్ చోప్రా



టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్‌లోనూ శుభారంభం చేశాడు. మంగళవారం జరిగిన క్వాలిఫికేషన్ (గ్రూప్ బి)లో తొలి ప్రయత్నంలోనే జావెలిన్‌ను 89.34 మీటర్ల దూరం విసిరి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు.

ఈ గ్రూప్‌లో నీరజ్‌దే అగ్రస్థానం. చోప్రాతోపాటు తొలి ప్రయత్నంలోనే గ్రెనెడాకు చెందిన పీటర్స్ అండర్సన్ (88.63 మీ) రెండో స్థానంలో, పాకిస్థాన్‌కు నదీమ్ అర్షద్ (86.59 మీ) మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు క్వాలిఫై అయ్యారు. బ్రెజిల్ అథ్లెట్ డా సిల్వా లూయిజ్ మారిసియో మూడో ప్రయత్నంలో 85.91 మీటర్లు విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. మల్దోవాకు చెందిన ఆండ్రియన్ మూడో ప్రయత్నంలో (84.13 మీ) ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించాడు. ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించాలంటే జావెలిన్‌ను 84 మీటర్ల దూరం విసరాలి.

ఆగస్టు 8న రాత్రి 11:55 గంటలకు ఫైనల్ పోటీలు జరగనున్నాయి. భారత్‌కు చెందిన మరో జావెలిన్ త్రోయర్ కిశోర్ జెనా ఫైనల్‌కు చేరుకోలేకపోయాడు. గ్రూప్ ఎలో అతడు అత్యుత్తమంగా తొలి ప్రయత్నంలో 80.73 మీటర్ల ప్రదర్శన చేశాడు. రెండో ప్రయత్నంలో ఫౌల్ చేశాడు. మూడో ప్రయత్నంలో జావెలిన్‌ను 80.21 మీటర్లు విసిరాడు.

# దళిత మహిళపై థర్డ్ డిగ్రీ...

హైదరాబాద్: దొంగతనం చేసిందని ఓ దళిత మహిళను అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌లో దారుణంగా కొట్టారు. పోలీసు దెబ్బలకు, ఆ థర్డ్‌డిగ్రీ ఎఫెక్ట్‌కి నడవలేని స్థితికి చేరుకుందా మహిళ.. కదల్లేని స్థితిలో తీవ్ర నొప్పులతో అల్లాడుతోంది.. 10 రోజుల కిందట జరిగిన ఈ ఘటన ఇప్పుడు వెలుగులోకి రావడంతో తెలంగాణ ప్రభుత్వం వెంటనే యాక్షన్‌లోకి దిగింది. బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఓ మహిళను కొట్టి చిత్రహింసలకు గురిచేశారు. నిజం ఒప్పుకోవాలని తల్లితోపాటు కొడుకును కూడా దారుణంగా కొట్టారు. కొట్టిన దెబ్బలకు స్పృహ తప్పి మూర్ఛ పోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదుదారుడితో బాధితురాలి తలకు కాళ్లకు జండుబామ్ రాయించారు.. ఆ తర్వాత ఏమన్నా జరుగుతుందేమోనని.. ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో ఇంట్లో నరకయాతన అనుభవిస్తోంది. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. చోరీ కేసులో మహిళను చితక్కొట్టిన పోలీసులపై సీరియస్ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. షాద్‌నగర్ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు.. వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశాన్ని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి కూడా సీరియస్‌గానే తీసుకున్నారు. షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామితో సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డిని వెంటనే హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేశారు.

**అసలేం జరిగిందంటే..**

సైబరాబాద్ పరిధిలోని షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో 2 వారాల కిందట ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. 24 తులాల బంగారం, 2 లక్షల నగదు పోయిందంటూ నాగేందర్ అనే వ్యక్తి గత నెల 24వ తేదీన షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పక్కింట్లో ఉంటున్న వారిపై అనుమానం ఉందంటూ ఫిర్యాదు చేశాడు.. నాగేందర్ ఇచ్చిన ఫిర్యాదుతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి విచారణ ప్రారంభించారు. మొదట రామ్ రెడ్డి మరో నలుగురు సిబ్బందితో సునీత, భీమయ్య దంపతులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆ తర్వాత భర్త భీమయ్యను వదిలేసిన పోలీసులు.. తొమ్మిదవ తరగతి చదువుతున్న కుమారుడు 13 ఏళ్ల జగదీష్ ను అదుపులోకి తీసుకున్నారు.. తల్లి, కొడుకులను ఇద్దరినీ ఒక దగ్గరే ఉంచి వివరాలు సేకరించారు.. నిజం చెప్పడం లేదంటూ తల్లి కొడుకులను కొడుతూ తమదైన శైలిలో ఇంటరాగేషన్ చేశారు.డిఐ రాంరెడ్డి తన కొడుకు ముందే కొడుతూ.. చిత్రహింసలకు గురి చేసినట్టు బాధితురాలు సునీత పేర్కొంది. పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన రాత్రి వివస్త్రను చేసి.. కాళ్ల మధ్యన కర్రలు పెట్టి బూటు కాళ్లతో తొక్కుతూ.. తన కన్నకొడుకు జగదీశ్వర్ ముందే చితకబాదారంటూ పేర్కొంది.. దొంగతనం నేరం ఒప్పుకోకపోవడంతో జగదీశ్వర్‌ను కూడా అరికాళ్ళపై లబ్బర్ బెల్ట్‌తో కొట్టారని బాధితురాలు పేర్కొంది.. కొడుతున్న దెబ్బలకు తాళలేక మూర్ఛపోయి స్పృహ తప్పిపోగా తనను ఇంటికి పంపించారని ఆవేదన వ్యక్తంచేసింది.. అది కూడా తనపై ఫిర్యాదు చేసిన వ్యక్తి కారులోనే ఇంటికి పంపించారని పేర్కొంది..నాగేందర్ ఇంట్లో బంగారం పోయిందని ఆరోపణలు ఎదురుకుంటున్న బాధితురాలు సునీత ఇంటి ముందు బంగారం దొరికిందని, ఈ దొంగతనం చేసింది సునీతనేనన్న ఆరోపణలపై ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు అరాచకం సృష్టించారు. అయితే మొత్తం 26 ఆరు తులాల బంగారం, 2 లక్షల నగదు పోయిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారాని.. అందులో నుండి ఒక తులం బంగారం నాలుగు వేల రూపాయలు రికవరీ చేసినట్టు పోలీసులు చెబుతున్నారు.

**అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశాం: డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి**

ఈ దారుణ ఘటనపై షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని వివరణ కోరగా సునీత అనే మహిళపై కేసు నమోదు చేశామని ఆమెపై విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు.. విచారణలో భాగంగా స్టేషన్ కు తీసుకు వచ్చామని అన్నారు. అయితే బంగారం ఆమె తీసుకుందని గ్యారెంటీ లేదని.. అది విచారణలో తేలుతుందన్నారు. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పది రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకు రిమాండ్ ఎందుకు చేయలేదనే విమర్శలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.. పోలీసులు కొట్టిన దెబ్బలతో ప్రస్తుతం బాధితురాలు అస్వస్థతకు గురై తీవ్రంగా ఇబ్బంది పడుతోంది.. మరో వ్యక్తి సాయంతోనే కదిలే పరిస్థితి ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. నేరం రుజువైతే రిమాండ్‌కు తరలించాలి కానీ ఇలా విచక్షణారహితంగా దాడి చేయడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**స్పందించిన హరీష్ రావు..**

ఈఘటన ఇప్పుడు రాజకీయంగానూ చర్చనీయాంశమైంది. మానవ హక్కులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. పోలీస్ అధికార దుర్వినియోగానికి ఈ ఘటన నిదర్శనమని అన్నారు. మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఓటమి నుండి టీమిండియా కోలుకుంటుందా.?



టీమిండియా, శ్రీలంక క్రికెట్ జట్ల మధ్య మూడవ, చివరి వన్డే ఆగస్టు 7న కొలంబోలో జరగనుంది. ఇకపోతే రెండో వన్డేలో టీమిండియా పై శ్రీలంక 32 పరుగుల తేడాతో విజయం సాధించింది.

ఇలాంటి పరిస్థితుల్లో ఆతిథ్య జట్టుకు సిరీస్ గెలిచే గొప్ప అవకాశం వచ్చింది. మరోవైపు రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు సిరీస్‌ను డ్రాగా ముగించాలని భావిస్తోంది. ఇప్పటి వరకు ఇరు దేశాల మధ్య జరిగిన పోరులో భారత జట్టుదే పైచేయి. ఇప్పటి వరకు ఇరు జట్లు మొత్తం 170 వన్డేల్లో తలపడగా.. అందులో భారత్ 99 మ్యాచ్లు, శ్రీలంక 58 మ్యాచ్లు గెలిచాయి. కాగా 2 మ్యాచ్‌లు టై కాగా, 11 మ్యాచ్‌లు ఎటువంటి ఫలితాన్ని పొందలేదు. శ్రీలంక గడ్డపై భారత్ 5 సిరీస్‌లు గెలుచుకోగా, 2 సిరీస్ లను ఓడిపోయింది.

ఇకపోతే ప్రస్తుత సిరీస్‌లో తొలి రెండు వన్డేల్లో కెప్టెన్ రోహిత్ శర్మ మినహించి మిగితా భారత బ్యాట్స్‌మెన్లు నిరాశపరిచారు. రెండో వన్డేలో లక్ష్యాన్ని ఛేదించిన భారత జట్టు కేవలం 208 పరుగులకే కుప్పకూలింది. ఇకపోతే చివరి వన్డేలో శివమ్ దూబే స్థానంలో రియాన్ పరాగ్‌కు అవకాశం లభించకపోలేదు. ఇక ప్రాబబుల్ %శ×% లో రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ లు ఉండవచ్చు.

ఇకపోతే శ్రీలంక బౌలర్లు ఇప్పటి వరకు అద్భుతాలు చేశారు. రెండో వన్డేలో శ్రీలంక స్పిన్నర్లు ఏకంగా 9 వికెట్లు తీశారు. కొలంబో స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌పై జెఫ్రీ వాండర్ మరోసారి భారత బ్యాట్స్‌మెన్‌కు సమస్యలు సృష్టించాలనుకుంటున్నాడు. రెండో వన్డేలో వాండర్సే 6 వికెట్లు పడగొట్టి అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఈ నేపథ్యంలో మరోసారి ఇబ్బందులు సృష్టించాలనుకుంటున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ 2 వన్డేల్లో 61.00 సగటుతో మొత్తం 122 పరుగులు చేశాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అర్ధ సెంచరీలు సాధించాడు. ఇక శ్రీలంకలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ వెలలాగే మంచి ప్రదర్శన చేశాడు. అతను 2 ఇన్నింగ్స్‌లలో 106.00 స్ట్రైక్ రేట్‌తో 106 పరుగులు చేశాడు. ఆగస్టు 7న ప్రేమదాస ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో శ్రీలంక, భారత్ మధ్య మూడో %వాణ×% మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ ను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్, సోనీ లైవ్ యాప్‌లో భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2:30 గంటల నుండి ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

# రూ.200 కోసం గొడవ..2 కోట్లు ఖర్చు చేసిన..!




హైదరాబాద్: రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లిలో దాడికి గురైన క్యాబ్ డ్రైవర్ వెంకటేష్ మృతి చెందాడు. అర్ధరాత్రి వేళ.. కేవలం 200 రూపాయల కోసం మొదలైన చిన్న గొడవ..ఆ యువకుడి జీవితాన్ని శాశ్వతంగా అంధకారంలోకి తోసేసింది. ఒక్కడిపై 20 మంది అత్యంత పాశవికంగా దాడి చేయడంతో అతడు రెండేళ్లపాటు మంచాన పడి.. నరకం చూశాడు. తల్లితండ్రులు ఆస్తులమ్మి రూ. 2 కోట్లతో వైద్యం చేయించినా ఫలితం లేకపోయింది. ఆదివారం అతడు స్వగ్రామంలోనే మరణించాడు. 2022 జులై 31వ తేదీ.. రాత్రి 11 గంటలకు వివేక్‌రెడ్డి అనే వ్యక్తి.. హైదరాబాద్‌లో బీఎన్‌రెడ్డినగర్ నుంచి రాజేంద్రనగర్ సమీపంలోని ఉప్పర్‌పల్లికి క్యాబ్ బుక్ చేసుకున్నాడు. గమ్యం చేరుకున్నాక.. ఛార్జి రూ.900 అయ్యిందని క్యాబ్ డ్రైవర్ వెంకటేష్‌గౌడ్ (27) చెప్పగా.. వివేక్‌రెడ్డి రూ.700 మాత్రమే ఇచ్చాడు. మిగిలిన రూ. 200 కోసం ఇద్దరికీ వాగ్వివాదం మొదలైంది. వివేక్‌రెడ్డి తన స్నేహితులకు ఫోన్ చేసి రప్పించాడు. అప్పటికే మద్యం తాగుతూ ఉన్న సుమారు 20 మంది వచ్చి, వెంకటేశ్‌గౌడ్‌ను క్రికెట్ బ్యాట్లు, వికెట్లతో చితకబాదారు. వారి కాళ్ల పట్టుకొని ప్రాధేయపడినా కనికరించలేదు. బాధితుడు ప్రాణభయంతో పారిపోతుంటే.. బస్తీలో వెంటాడి మరీ దాడి చేశారు. సుమారు 2 గంటల పాటు అతడిని హింసించిన యువకులు చివరకు.. బంగారు గొలుసు చోరీ చేయబోయాడంటూ వెంకటేష్‌ను రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు.

అసలు దాడికి పాల్పడిన వివేక్ రెడ్డి గ్యాంగ్‌ను వదిలేసి.. వెంకటేష్‌ను మాత్రం రాత్రంతా స్టేషన్ లోనే పోలీసులు కూర్చోబెట్టారు. తీవ్ర గాయాలపాలైన క్యాబ్ డ్రైవర్‌ను ఆసుపత్రికి కూడా తరలించలేదు. ఉదయానికి వెంకటేష్ పరిస్థితి విషమించింది. దీంతో హుటాహుటిన పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వెంకటేష్ కోమాలోకి వెళ్లిపోయాడు. గాయపడిన వెంటనే ఆసుపత్రికి తీసుకొచ్చి ఉంటే పరిస్థితి కాస్త మెరుగ్గా ఉండేదని వైద్యులు వెంకటేష్ తల్లిదండ్రులకు తెలిపారు. కుమారుడిని బతికించుకోవడానికి తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని పలు ఆసుపత్రుల్లో సుమారు రూ. 2 కోట్లు ఖర్చు చేశారు. ఇందుకోసం ఎకరంన్నర పొలాన్ని విక్రయించారు. ఇంటిని తాకట్టు పెట్టి.. అందినచోటల్లా అప్పులు చేశారు. రెండు నెలల కిందట ఇంటికి తీసుకెళ్లి అక్కడే చికిత్స చేయిస్తున్నారు. ఆదివారం ఉదయం పరిస్థితి విషమించడంతో వెంకటేష్‌గౌడ్ మృతి చెందాడు.

# కొత్త పాత్రలో దినేష్ కార్తీక్- దక్షిణాఫ్రికాలో రీఎంట్రీ..!



ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2024) తర్వాత అంతర్జాతీయ క్రికెట్ కు గుడ్ బై చెప్పిన వికెట్ కీపర్ బ్యాట్స్ మెన్ దినేష్ కార్తీక్ ఇప్పుడు విదేశాల్లో రీఎంట్రీకి సిద్ధమవుతున్నాడు.

ఐపీఎల్ క్రికెట్ లో స్టార్ బ్యాట్స్ మెన్ గా పేరు తెచ్చుకున్న దినేష్ కార్తీక్ ను రిటైర్మెంట్ తర్వాత కూడా అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. ఇందులో తనకు నచ్చిన ఓ అవకాశానికి సై అనేశాడు. దీంతో ఇప్పుడు ఈ తమిళనాడు కీపర్ బ్యాట్స్ మెన్ నిర్ణయంపై చర్చ జరుగుతోంది.

ఈ ఏడాది జూన్ 1న దినేష్ కార్తీక్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అనంతరం ఐపీఎల్ లో గతంలో తాను ఆడిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు సహచరుడు ఏబీ డివిలియర్స్ నుంచి కాల్ వచ్చింది. దక్షిణాఫ్రిలో జరుగుతున్న ఇలాంటిదే లీగ్ ఎస్ఏ 20 వచ్చే ఎడిషన్ లో ఆడేందుకు పిలుపువచ్చింది. అంతే కాదు ఈ లీగ్ కు బ్రాండ్ అంబాసిడర్ గా డివిలియర్స్ తో పాటు దినేష్ కార్తీక్ నూ నిర్వాహకులు ఎంచుకున్నారు. దీంతో డబుల్ బొనాంజా ఆఫర్ తగిలినట్లయింది.

దక్షిణాఫ్రికాలో వచ్చే ఏడాది జరిగే ఎస్ఏ 20 2025 ఎడిషన్ కోసం దినేష్ కార్తీక్ ను లీగ్ లో ని పార్ల్ రాయల్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ప్లేయర్ గా కాదు. బ్యాటింగ్ కోచ్ కమ్ మెంటార్ గా ఎంచుకుంది. దీంతో భారత్ నుంచి ఇలా దక్షిణాఫ్రికా ఎస్ఏ20 లీగ్ కు ఎంపికైన తొలి క్రికెటర్ గా దినేష్ కార్తీక్ రికార్డు సృష్టించాడు. భారత్ తరపున 180 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన కార్తీక్..చివరిసారిగా ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడాడు. ఈ తమిళనాడు క్రికెటర్‌కు 257 ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లు, 401 టీ20లు ఆడిన అనుభవం ఉంది. అలాగే కామెంటేటర్ గానూ పనిచేసిన అనుభవం ఉంది.

## హైదరాబాద్ లో మరో అంతర్జాతీయ స్టేడియం..

హైదరాబాద్: అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ ముందుకు సాగుతోంది. దీనిలో భాగంగా బీసీసీఐ సహకారంతో ముచ్చెర్లలో ఏకంగా వంద ఏకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మించనుంది.. లక్ష మంది ఈ స్టేడియంలో మ్యాచ్‌లను వీక్షించే అవకాశం ఉంది. ఇక తాజాగా.. ఫుట్ బాల్ స్టేడియాన్ని కూడా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రంగంలోకి దిగింది.. గ్రేటర్‌లో భారీ స్థాయిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఫుట్‌బాల్ స్టేడియాన్ని నిర్మించేందుకు అడుగులు సాగుతున్నాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**